# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 137 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 23 - మే - 2025


## కాళేశ్వరంపై నిజం నిలకడగా తేలుతుందన్న కేటీఆర్


2 లో

- బ్యారేజీలో రెండు పగుళ్లకే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం
- కమీషన్ల నుంచి డైవర్షన్ కోసమే కాళేశ్వరం డ్రామా అని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి ఓ అపరిచితుడు అని ఎద్దేవా

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలు నిలకడగా వెలుగులోకి వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు పేర్కొన్నారు.

## సీఎం హోదాలో నాంపల్లి కోర్టుకు రేవంత్ రెడ్డి

- నాంపల్లి మనోరంజన్ కోర్టులో హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి
- ముఖ్యమంత్రి హోదాలో రెండోసారి కోర్టుకు
- ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని బేగంబజార్, నల్గొండ, మెదక్ పీఎస్‌లలో గతంలో కేసులు నమోదు


మిగతాది 2లో

హైదరాబాద్: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ నమోదైన కేసుల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు.



2 లో

## హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు

- పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా కేంద్రం నిర్ణయం
- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి వెల్లడి
- దేశవ్యాప్తంగా ఐదు నగరాలకు మొత్తం 14,028 బస్సులు
- రెండేళ్లలో రూ.10,900 కోట్ల ఆర్థిక కేటాయింపు

## ప్రధాని మోదీ మౌనాన్ని ప్రశ్నించిన జైరాం రమేశ్


2

- భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు
- గత 11 రోజుల్లో ట్రంప్ 8 సార్లు ఇదే ప్రస్తావన
- 'ఆపరేషన్ సిందూర్'ను తానే ఆపించానన్న ట్రంప్
- ట్రంప్ వాదనలను ఖండించిన భారత విదేశాంగ శాఖ
- మోదీ, జైశంకర్ ఎందుకు స్పందించడం లేదన్న జైరాం

ఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడంలో తాను కీలక పాత్ర పోషించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చేస్తున్న ప్రకటనలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ తప్పుబట్టారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిణామాలపై ట్రంప్ చేస్తున్న వాదనలను ప్రధాని ఎందుకు ఖండించడం లేదని ఆయన నేడు ప్రశ్నించారు. ఏఎన్ఐ వార్తా సంస్థతో జైరాం రమేశ్ మాట్లాడుతూ, "అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాను భారత్‌ను ఒప్పించి కాల్పుల విరమణకు మార్గం సుగమం చేశానని గత 11 రోజుల్లో దాదాపు 8 సార్లు చెప్పారు. అయినా, ఆయన మిత్రుడైన ప్రధాని మోదీ దీనిపై పెదవి విప్పడం లేదు.

## కేవలం 500 కోట్లతో రాజధాని నిర్మించవచ్చు


2 లో

- కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్న వైఎస్ జగన్
- అమరావతి నిర్మాణం స్కాములకు పరాకాష్ఠగా మారిందని ఆరోపణ
- సంక్షేమం మాటే లేదని, స్కాములు చేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అప్పులమయం చేశారని ఆక్షేపించారు.
- 51 వేల కోట్లు అప్పులు తీసుకువచ్చి అమరావతిని నిర్మిస్తూ, నిర్మాణ అంచనాలు భారీఎత్తున
- ప్రశ్నించే గళాన్ని అడ్డుకునేందుకే వైఎస్సార్సీపీ నేతలు, అధికారులపై కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన...


2 లో

- అరేబియా సముద్రంలో అల్పపీడనం, 36 గంటల్లో వాయుగుండంగా మార్పు
- 27న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పాటుకు అవకాశం
- తెలంగాణలో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఈదురుగాలులు
- ఏపీలో మే 26, 27 తేదీల్లో విస్తారంగా వర్షాలు కురిసే సూచన
- హైదరాబాద్‌లో మోస్తరు వర్షాలు, గంటకు 40-50 కి.మీ. వేగంతో గాలులు
- రానున్న మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం

అమరావతి :తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ), హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లటి వార్త అందించాయి. రానున్న కొద్ది రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని స్పష్టం చేశాయి. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనాలు, నైరుతి రుతుపవనాల కదలికలే ఈ వర్షాలకు ప్రధాన కారణమని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## ఉగ్రవాదులు పాక్‌లో ఎక్కడున్నా వేటాడుతాం


2లో..

- ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది ఉగ్రవాదులు పాక్‌లో ఎక్కడున్నా వేటాడుతాం
- మరో ఉగ్రదాడి జరిగితే ఊరుకోం
- అమెరికా సంప్రదిస్తే నేరుగా పాక్‌తోనే చర్చలని తేల్చి చెప్పాం-విదేశాంగ మంత్రి జైశంకర్ వార్నింగ్
- పహల్గాం తరహాలో మరో ఉగ్రదాడి జరిగితే భారతదేశం తప్పకుండా స్పందిస్తుందని,

ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్' ఇంకా కొనసాగుతోందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. పహల్గాం తరహాలో మరో ఉగ్రదాడి జరిగితే భారతదేశం తప్పకుండా స్పందిస్తుందని, ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో ఎక్కడున్నా వేటాడి మరీ దాడి చేస్తుందని ఆయన తేల్చి చెప్పారు. ఆమ్‌స్టర్‌డామ్‌లో ఎన్‌ఓఎస్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ''ఆపరేషన్ సిందూర్‌ను భారత్ కొనసాగించడం వెనుక ఒక సందేశం ఉంది. ఉగ్రవాదంపై పోరాటంలో రాజీపడని భారతీయ తత్వానికి ఇది నిదర్శనం. ఆపరేషన్‌ను కొనసాగించడం అంటే ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడం కాదు.

## అమరావతిపై విషం చిమ్ముతున్నారు..

### జగన్‌పై మంత్రి పయ్యావుల ఫైర్


2

- మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- జగన్ పాలనలో గ్రామస్థాయి నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు కప్పం కట్టారని ఆరోపించారు.
- ల్యాండ్, మైన్స్, సాండ్, వైన్స్ అన్ని స్కాములు జరిగింది జగన్ హయాంలోనేనని విమర్శలు

అనంతపురం: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతిపై విషం చిమ్ముతున్నారని

## ఢిల్లీకి బయలుదేరిన సీఎం చంద్రబాబు


### కేంద్ర మంత్రులతో వరుస భేటీలు

- రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు
- ఎల్లుండి నీతి ఆయోగ్ భేటీలో పాల్గొననున్న సీఎం
- 24న రాత్రి కుప్పం పయనం
- ఇవాళ రాత్రి 9 గంటలకు అమిత్ షాతో భేటీ
- రేపు పలువురు కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు


మిగతాది 2లో

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించేందుకు హస్తిన బాట పట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో

## దేశంలో మళ్లీ కరోనా అలజడి.. పలు రాష్ట్రాల్లో పెరుగుతున్న కేసులు!


2

- ముంబై, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో అధిక వ్యాప్తి
- మహారాష్ట్రలో మే నెలలో 95 కొత్త కేసులు నమోదు
- తమిళనాడులోనూ పెరుగుతున్న కోవిడ్ బాధితులు
- ప్రస్తుతానికి కేసులన్నీ స్వల్ప లక్షణాలతోనే ఉన్నట్లు వెల్లడి

అమరావతి : దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కోవిడ్-19 బాధితుల సంఖ్య క్రమంగా అధికమవుతుండటంతో ఆరోగ్య శాఖ అధికారులు నిఘా పెంచి, ముందుజాగ్రత్త చర్యలు ముమ్మరం చేశారు. అయితే, ప్రస్తుతానికి నమోదవుతున్న కేసులన్నీ స్వల్ప లక్షణాలతోనే ఉన్నాయని, ఎటువంటి మరణాలు సంభవించలేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ, ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాల్లో కేసుల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. మహారాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఒక్క ముంబై నగరంలోనే మే నెలలో 95 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL
శుక్రవారం- 23 - మే - 2025

# దేశంలో మళ్లీ కరోనా అలజడి..

జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 106 కేసుల్లో ఇవి అత్యధికం కావడం గమనార్హం. ప్రస్తుతం 16 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, వీరిలో చాలామందిని వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కేఈఎం ఆసుపత్రి నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. ఇన్ ఫ్లుయెంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ లక్షణాలున్న వారందరికీ కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, పుణె నగరంలో ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాక్టివ్ కేసులు లేనప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా నాయుడు ఆసుపత్రిలో 50 పడకలను సిద్ధం చేశారు. మే నెలలో మంజరీ ప్రాంతానికి చెందిన 87 ఏళ్ల వృద్ధురాలు మాత్రమే కోవిడ్ బారిన పడి, పూర్తిగా కోలుకున్నారని పుణె మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం చీఫ్ డాక్టర్ నీనా బోరాడే తెలిపారు. నగరంలోని సివిక్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం పరీక్షలు నిర్వహించడం లేదని, కేంద్రం నుంచి కొత్త మార్గదర్శకాల కోసం ఎదురుచూస్తున్నామని ఆమె పేర్కొన్నారు. తమిళనాడులోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. పుదుచ్చేరిలో 12 కొత్త కేసులు వెలుగుచూశాయి. చెన్నై నగరంలో గతంలో ఇన్ ఫ్లుయెంజాగా భావించిన జ్వరాలు ఇప్పుడు ఎక్కువగా కోవిడ్-19గా నిర్ధారణ అవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో ఇన్ఫెక్షన్ ముప్పు కారణంగా అవయవ మార్పిడులు, గుండె శస్త్రచికిత్సలు వంటి కీలకమైన ఆపరేషన్లను కూడా వాయిదా వేస్తున్నారు. కర్ణాటకలో 16 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు ధృవీకరించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో ఒక్కరోజే ఏకంగా ఏడు కొత్త కేసులు బయటపడ్డాయి. గత ఏడాది కాలంగా నెలకు సగటున ఒక కేసు మాత్రమే నమోదైన ఈ నగరంలో ఇది అసాధారణ పెరుగుదలగా అధికారులు గుర్తించారు. బాధితులందరూ హోం ఐసోలేషన్‌లో ఉన్నారని, వారి నమూనాలను జన్యు పరీక్షల కోసం పంపించామని తెలిపారు.

## కేవలం 500 కోట్లతో

# రాజధాని నిర్మించవచ్చు

అమరావతి : కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆరోపించారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ వైఎస్సార్సీపీ నేతలు, ఐఏఎస్, ఐపీఎస్?లపై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన 143 హామీలు సహా అభివృద్ధి, సంక్షేమం మాటే లేదని, స్కాములు చేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అప్పులమయం చేశారని ఆక్షేపించారు. రాజధాని అమరావతి నిర్మాణం స్కాములకు పరాకాష్ఠగా మారిందన్న జగన్, నిర్మాణాల అంచనాలను భారీగా పెంచి విపరీతంగా దోపిడీ చేస్తున్నారన్నారు. 51 వేల కోట్లు అప్పులు తీసుకువచ్చి అమరావతిని నిర్మిస్తూ, నిర్మాణ అంచనాలు భారీఎత్తున పెంచి కూటమి నేతలు దోపిడీ చేస్తున్నారని ఆక్షేపించారు. అవసరం లేకపోయినా సచివాలయం టవర్లు, విభాగాధిపతుల భవనాల నిర్మాణం చేపట్టి పెద్దఎత్తున దోచుకుంటున్నారన్నారు. హైదరాబాద్?లో కేవలం 8.58 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 616 కోట్లతో కేసీఆర్ సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు నిర్మించారని గుర్తు చేశారు. 2018లో 5 ఐకానిక్ టవర్ల నిర్మాణానికి 2271 కోట్లకు చంద్రబాబు ప్రభుత్వం టెండర్లు పిలవగా, ఇప్పుడు అవే బిల్డింగ్?లకు మిగిలిపోయిన పనులకు 4 వేల 668 కోట్ల రూపాయల చొప్పున టెండర్లు ఖరారు చేశారన్నారు. విజయవాడ - గుంటూరు మధ్యలో రాజధాని: అంచనా పనులను ఏకంగా 105 శాతం పెంచి ఎక్కడా లేని విధంగా చదరపు అడుగుకు 8931 రూపాయలు ఖర్చు చేస్తూ దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు కట్టిన భవనాల నిర్మాణాలకు వెచ్చించిన 600 కోట్ల రూపాయలు గంగపాలు చేస్తున్నారన్న జగన్, విజయవాడ - గుంటూరు మధ్యలో నాగార్జున యూనివర్సిటీ వద్ద కేవలం 500 కోట్లతో రాజధాని నిర్మించవచ్చని అన్నారు. ప్రశ్నించే గళాన్ని అడ్డుకునేందుకే వైఎస్సార్సీపీ నేతలు, అధికారులపై కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో లిక్కర్ కేసులో ఎక్కడా స్కాం జరగలేదన్న జగన్, తప్పుడు సాక్ష్యాలు, వాగ్మూలాలు సృష్టించి అరాచకం చేస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రలోభాలకు విజయసాయిరెడ్డి లొంగిపోయారన్న జగన్, మూడున్నర ఏళ్లు పదవీ కాలం ఉండగానే రాజీనామా చేసి కూటమి ప్రభుత్వానికి సాయిరెడ్డి మేలు చేశారని ఆరోపించారు. ప్రలోభాలకు లోనై రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి స్టేట్?మెంట్లకు విలువ ఏముంటుందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టైన నేతలు, అఖిలభారత సర్వీసు అధికారులు ఎవరూ అక్రమాలు చేయలేదని వెనకేసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎన్నికల ఫలితాలు వచ్చిన జూన్ 4న వెన్నుపోటు దినంగా పాటిస్తామన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ వైఎస్సార్సీపీ నేతలు, అధికారులపై కేసులు, అరెస్టులకు నిరసన తెలుపుతామని, ప్రజలతో కలిసి నిరసన తెలిపి కలెక్టర్లకు డిమాండ్ పత్రాలిస్తామన్నారు.

# ఢిల్లీకి బయలుదేరిన సీఎం చంద్రబాబు

కొద్దిసేపటి క్రితమే ఆయన ఢిల్లీకి బయలుదేరారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై చర్చించనున్నారు. ఈ రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో ఢిల్లీకి చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, రాత్రి 9 గంటలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశం కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు, ముఖ్యంగా నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరుపై కేంద్ర హోంమంత్రి నిర్వహించే సమీక్షలో కూడా చంద్రబాబు పాల్గొంటారని సమాచారం. రేపటి షెడ్యూల్ కూడా బిజీగా ఉండనుంది. ఉదయం 10 గంటలకు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశమై, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రానికి అవసరమైన సహకారంపై చర్చిస్తారు. అనంతరం 11 గంటలకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో, మధ్యాహ్నం 12 గంటలకు జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో భేటీ అవుతారు. ఆ తర్వాత, మధ్యాహ్నం 1 గంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో, సాయంత్రం 3 గంటలకు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం కానున్నారు. ఈ సమావేశాలలో మౌలిక సదుపాయాలు, విద్యుత్తు, నీటి వనరుల నిర్వహణ వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంపై దృష్టి సారించనున్నారు. రేపు రాత్రి 9 గంటలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కూడా చంద్రబాబు భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 24వ తేదీన (ఎల్లుండి) ముఖ్యమంత్రి చంద్రబాబు నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొంటారు. ఆ రోజు రాత్రికి ఢిల్లీ నుంచి బయలుదేరి, నేరుగా బెంగళూరు చేరుకుంటారు. బెంగళూరు నుంచి కుప్పం వెళ్లి, ఆ రోజు రాత్రి అక్కడే బస చేస్తారు. మరుసటి రోజు, అనగా 25వ తేదీన ఆయన అమరావతికి తిరిగి వచ్చే అవకాశాలున్నాయి.


## ప్రధాని మోదీ మౌనాన్ని

# ప్రశ్నించిన జైరాం రమేశ్

మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా మౌనంగానే ఉన్నారు. అమెరికా జోక్యం వల్లే కాల్పుల విరమణ సాధ్యమైందని అమెరికా విదేశాంగ మంత్రి చెబుతుంటే, ప్రధాని మోదీ గానీ, జాతీయ భద్రతా సలహాదారు గానీ, విదేశాంగ మంత్రి గానీ ఎవరూ దీనిని ఖండించడం లేదు. అందరూ నిశ్శబ్దంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది" అని అన్నారు. "డొనాల్డ్ ట్రంప్ ఒకేసారి ప్రధాని మోదీని, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను పొగడటం చూస్తుంటే, భారత్, పాకిస్థాన్‌లను ఒకే గాటన కడుతున్నట్లుంది. ఇది మాకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ప్రధాని మోదీ ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఇతర దేశాలకు ప్రతినిధి బృందాలను పంపడం ద్వారా అసలు సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, దానికి బదులుగా ట్రంప్ చేస్తున్న ఆరోపణలకు ప్రధాని మోదీ స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రధాని మోదీ తరచూ ట్రంప్‌ను 'నా మిత్రుడు' అని సంబోధించేవారు. ఇప్పుడు ఆ మిత్రుడే 'ఆపరేషన్ సిందూర్' తన వల్లే ఆగిపోయిందని చెబుతున్నారు. అసలు 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు ఆగిపోయిందో తెలియక దేశ ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఈ ప్రశ్నలకు ప్రధాని మోదీ తప్పక జవాబివ్వాలి" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఇటీవల దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాతో జరిగిన ఒక సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "పాకిస్థాన్, భారత్‌తో మేం ఏం చేశామో గమనించండి. మేం ఆ సమస్యను పరిష్కరించాం. బహుశా వాణిజ్య చర్చల ద్వారానే దాన్ని చక్కదిద్దినట్లు నేను భావిస్తున్నా. మేం భారత్‌తో ఒక పెద్ద ఒప్పందం చేసుకుంటున్నాం. పాకిస్థాన్‌తో కూడా ఒక పెద్ద ఒప్పందం చేస్తున్నాం. కాల్పులు తీవ్రతరమవుతున్న సమయంలో మేం వారితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దాం. ఆ తర్వాత రెండు రోజులకు ఏదో జరిగితే, అది ట్రంప్ తప్పన్నారు. కానీ పాకిస్థాన్‌లో కొందరు అద్భుతమైన వ్యక్తులు, మంచి నాయకులు ఉన్నారు. భారత్ నా మిత్రదేశం. మోదీ, గొప్ప వ్యక్తి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## కాళేశ్వరంపై నిజం నిలకడగా

# తేలుతుందన్న కేటీఆర్



కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాళేశ్వరంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక బ్యారేజీలో రెండు చోట్ల పగుళ్లు కనిపిస్తే, ఏదో పెను ప్రమాదం జరిగిపోయినట్లుగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. ఘోష్ కమిటీ విచారణ పూర్తయిందని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు కొత్తగా నోటీసులు జారీ చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ప్రజల దృష్టిని మళ్లించే వ్యూహంలో భాగమేనని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఒక అపరిచితుడిలా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని ఒకవైపు 'రెమో'లా చెబుతారు... మరోవైపు రూ. లక్షా 60 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని 'రామం'లా చెబుతారు అని ఎద్దేవా చేశారు. ఇదివరకే ఇచ్చిన హామీలకే దిక్కులేని పరిస్థితుల్లో, ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ ప్రకటించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన నిలదీశారు. గత నెల రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు ప్రపంచ సుందరీమణులు, మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం వంటి అంశాల చుట్టే తిరుగుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తాము నిర్మించిన కట్టడాల ముందే ఈ ప్రపంచ సుందరీమణులు ఫొటోలు దిగుతున్నారని ఆయన అన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన...

మొదటి పేజి తరువాయి



తెలంగాణలో వర్షాలు, హైదరాబాద్‌కు ఊరట

తూర్పు మధ్య అరేబియా సముద్రంలో, దక్షిణ కొంకణ్-గోవా తీరానికి దగ్గరగా కొనసాగుతున్న అల్పపీడనం రాబోయే 36 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ అల్పపీడనం నుంచి ఉత్తర తెలంగాణ వరకు ఒక ద్రోణి విస్తరించి ఉండటంతో, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అంచనా వేశారు. ముఖ్యంగా మే 26వ తేదీ వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగే సూచనలున్నాయి. కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని, ఈ సమయంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో గురువారం ఆకాశం సాధారణంగా మేఘాలతో కప్పబడి ఉంటుందని, తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. నగరంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి. గురువారం నాడు హైదరాబాద్‌లో గరిష్ఠంగా 32.6 డిగ్రీలు, కనిష్ఠంగా 23.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ సహా అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏడు రోజుల వాతావరణ సూచనలో పేర్కొన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్ష సూచన

మరోవైపు, మే 27వ తేదీన పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది ఏర్పడిన తర్వాత రెండు రోజుల్లో మరింత బలపడే సూచనలున్నాయని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో మే 26, 27 తేదీల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాయలసీమలో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మే 26వ తేదీన కోస్తాంధ్రలో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో, ఒక్కోసారి 70 కిలోమీటర్ల వేగం వరకు గాలులతో కూడిన వడగళ్ల వానలు (థండర్‌స్క్వాల్స్) సంభవించే అవకాశం ఉందని ఐఎండీ జాతీయ బులెటిన్‌లో వెల్లడించింది.

త్వరలో నైరుతి రుతుపవనాల రాక

నైరుతి రుతుపవనాలు రానున్న రెండు, మూడు రోజుల్లో కేరళ తీరాన్ని తాకేందుకు పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని, ఆ తర్వాత దేశంలోని దక్షిణ ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ అల్పపీడనాలు, రుతుపవనాల కదలికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు

# ఉగ్రవాదులు పాక్‌లో ఎక్కడున్నా వేటాడుతాం

మొదటి పేజి తరువాయి



ప్రస్తుతానికైతే భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది. సైనిక చర్యలు ఆగిపోయాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన జాబితాలో ప్రస్తావించిన ఉగ్రవాద స్థావరాలపైనే భారతదేశం దాడి చేసిందన్నారు. "ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి క్రమం తప్పకుండా ఉగ్రవాద స్థావరాల జాబితాను విడుదల చేస్తుంటుంది. అందులో ప్రధాన ఉగ్రవాదులు, వారి నివాస స్థలాలు, ఎక్కడి నుంచి పనిచేస్తున్నారనే వివరాలను పొందుపరుస్తారు. మే 7న మేం వాటిపైనే దాడి చేశాం" అని జైశంకర్ వివరించారు.

### 'మతపరమైన విభేదాలను సృష్టించేందుకు కుట్ర పన్నారు'

"ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంపై పాశవిక ఉగ్రదాడి జరిగింది. 26 మంది పర్యాటకులను వారి కుటుంబ సభ్యుల ఎదుటే హత్య చేశారు. మతం వివరాలను అడిగి మరీ ఆ టూరిస్టులను చంపారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆధారమైన పర్యాటక రంగాన్ని దెబ్బతీసేందుకే ఇలా చేశారు. భారత్‌లో మతపరమైన విభేదాలను సృష్టించాలని పాక్ ఉగ్రవాదులు కుట్ర పన్నారు" అని జైశంకర్ తెలిపారు. "పాక్ ఆర్మీ చీఫ్ తీవ్రమైన మతతత్వంతో ముందుకు సాగుతున్నాడు. పహల్గాం ఉగ్రవాద దాడికి పాకిస్థాన్? ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. ఈ ఉగ్రదాడికి పాల్పడిన వారిని భారత్ గుర్తించింది. వారికి లష్కరే తయిబాతో సంబంధాలు ఉన్నాయి" అని ఆయన వెల్లడించారు. "2023, 2024 సంవత్సరాల్లో ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) గురించి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి చెందిన 1267 ఆంక్షల కమిటీకి భారత్ తెలియజేసింది" అని జైశంకర్ గుర్తు చేశారు.

### 'పాక్ దిగి రావడం వల్లే కాల్పుల విరమణ'

భారత్ - పాక్ కాల్పుల విరమణకు తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారంపైనా జైశంకర్ స్పందించారు. ఈ అంశంపై భారత్‌ను అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, విదేశాంగ మంత్రి రూబియో సంప్రదించగా- నేరుగా పాకిస్థానే తమతో మాట్లాడాలని తేల్చి చెప్పామని ఆయన వెల్లడించారు. ఆ తర్వాత భారత్, పాక్‌లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ల స్థాయిలో చర్చలు జరిపి, కాల్పుల విరమణను అమల్లోకి తెచ్చాయన్నారు. సరిహద్దుల్లో కాల్పులు, సైనిక చర్యలను ఆపడానికి తాము సిద్ధమని పాకిస్థాన్? ప్రతిపాదించగా, అందుకు భారత్ అంగీకారం తెలిపిందని జైశంకర్ తెలిపారు. "అమెరికా విదేశాంగ శాఖ మంత్రి రూబియో నాకు ఫోన్ చేశారు. అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భారత ప్రధానమంత్రి మోదీతో మాట్లాడారు. ఇదే విధంగా గల్ఫ్‌లోని కొన్ని దేశాలు కూడా భారత్‌ను సంప్రదించాయి. రెండు దేశాలు ఘర్షణలో ఉన్నప్పుడు, ప్రపంచ దేశాలు ఫోన్ చేసి తమ ఆందోళనను తెలియజేయడం సహజం. కానీ కాల్పుల విరమణ అనేది భారతదేశం, పాకిస్థాన్? మధ్య నేరుగా జరిగిన ఒప్పందం" అని ఆయన స్పష్టం చేశారు. "మే 10న ఉదయం భారత్‌పై పాక్ దాడి చేసింది. మేం వెంటనే పాకిస్థాన్‌లోని ఎనిమిది వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం. వాటి రన్‌వేలను కూడా తునాతునకలు చేశాం. కమాండ్ సెంటర్‌లను కూలగొట్టాం. ఇందువల్లే పాకిస్థాన్? ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రతిపాదనతో మా వద్దకు వచ్చింది" అని ఆయన వివరించారు.

# అమరావతిపై విషం చిమ్ముతున్నారు.. జగన్‌పై మంత్రి పయ్యావుల ఫైర్

మొదటి పేజి తరువాయి



ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ అభివృద్ధిని అడ్డుకోవడానికి ఆయన ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్ తన అస్తిత్వం కాపాడుకోవటానికి ఉన్నవి, లేనివి చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఆయన మాటలు వింటుంటే ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నట్లుగా ఉందని మండిపడ్డారు. జగన్ మీడియా సమావేశం పెడుతున్నారంటే నాలుగు సలహాలు ఇస్తారని తాము అనుకున్నామని చెప్పారు. ఇవాళ(గురువారం) అనంతపురం జిల్లాలో మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. లిక్కర్ పాలసీ అక్రమమని ఆయన అంటున్నారని%ళ% ఇవాళ ఉన్నది మీ నాన్న హయాంలో ఉన్నది ఒక్కటే పాలసీ అని.. అప్పుడు స్కాం కనిపించలేదా అని ప్రశ్నించారు మంత్రి పయ్యావుల కేశవ్. జగన్ పాలనలో గ్రామస్థాయి నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు కప్పం కట్టారని ఆరోపించారు. ల్యాండ్, మైన్స్, సాండ్, వైన్స్ అన్ని స్కాములు జరిగింది జగన్ హయాంలోనేనని విమర్శలు చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం ఖర్చు మూడింతలు అయిందని అన్నారు. జగన్‌కి ఎక్కడో భయం కలిగి ఈ మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. 3.5 లక్షల ఎకరాలకు ఏ ఆధారం లేకుండా ఫ్రీ హోల్డ్ చేశారని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. విశాఖపట్నాన్ని నాశనం చేశారు, పరిశ్రమలను తరిమేశారని ఫైర్ అయ్యారు మంత్రి పయ్యావుల కేశవ్. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని అన్నారు. అనంతపురంలో రూ. 22 వేల కోట్లతో రెవెన్యూ వచ్చిందని ప్రకటించారు. ఐదేళ్ల పాలనలో రూ.10లక్షల కోట్లకు పైగా అప్పు చేశారని ఆరోపించారు. రూ.3.5 లక్షల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రానికి రాకుండా ఆపారని చెప్పుకొచ్చారు. జగన్ చేసిన అప్పులకు వడ్డీ కోసం తాము అప్పులు చేయాల్సి వస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి రూపాయికు ఎకరా భూమిని పరిశ్రమలకు కట్టబెట్టారని ఇదొక పాలసీనా అని ప్రశ్నించారు.. మీ లాగా మూడు లక్షల ఎకరాలను తమ ప్రభుత్వం కొట్టేయలేదని స్పష్టం చేశారు మంత్రి పయ్యావుల కేశవ్. రూ.9,600 కోట్లు పలు పరిశ్రమలకు బకాయిలు చెల్లించలేదని చెప్పారు. పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ మీడియా ముందుకు వస్తే అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు గుర్తుకు వస్తాయని సెటైర్లు గుప్పించారు. జగన్ హయాంలో లక్షకు పైగా పిల్లలు డ్రాపౌట్ అయ్యారని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలన రాష్ట్రానికి హానికరమని మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర విమర్శలు చేశారు.

### ఏపీని దోచుకునే పార్టీ జగన్‌దే..: మంత్రి గొట్టిపాటి రవికుమార్

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కు తీసుకెళ్లారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరి సంపద సృష్టిస్తుందని అన్నారు. ఇవాళ(గురువారం) బాపట్ల జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు. ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రాష్ట్రాన్ని దోచుకునే పార్టీ జగన్‌దేనని విమర్శించారు. సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు అని ఉద్ఘాటించారు. దేశంలో నదులు అనుసంధానం చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు ఒక్కరేనని గుర్తుచేశారు. దేశంలో కోటి సభ్యత్వాలు ఉన్న ఘనత టీడీపీకే దక్కుతుందని తెలిపారు. రూ.33 వేల కోట్ల పెన్షన్లను తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌కు 2,000

# ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు



హైదరాబాద్ నగర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పర్యావరణ హితమైన ప్రజారవాణాను ప్రోత్సహించే దిశగా చేపట్టిన పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద నగరానికి 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు, కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలపై ప్రధానంగా దృష్టి సారించారు. పథకం ప్రస్తుత దశలో బెంగళూరుకు సుమారు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1,000, సూరత్‌కు 600 బస్సులతో పాటు హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులను అందజేయనున్నట్లు మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఇప్పుడు సుస్థిర పట్టణ రవాణా దిశగా దృఢమైన అడుగులు వేస్తోంది. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు, నగరాలు ప్రజారవాణాను మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఎలక్ట్రిక్ బస్సులను చురుకుగా స్వీకరిస్తున్నాయి," అని తెలిపారు. "మేము కేవలం ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడమే కాకుండా, నూతన ఆవిష్కరణలు మరియు పర్యావరణ స్పృహతో భారతదేశ రవాణా వ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాం" అని ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పీఎం ఈ-డ్రైవ్ హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని కుమారస్వామి పేర్కొన్నారు. పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమం ద్వారా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2026 వరకు రెండేళ్ల కాలంలో రూ.10,900 కోట్ల మొత్తం ఆర్థిక వ్యయంతో 14,028 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ప్రయత్నాలలో ఒకటిగా నిలుస్తుందని, సకాలంలో బస్సుల పంపిణీ, కార్యాచరణ సంసిద్ధత, మరియు భాగస్వామ్య రాష్ట్రాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద డిమాండ్ ఇన్సెంటివ్‌ను పొందేందుకు ఈవీ కొనుగోలుదారులకు ఈ-వోచర్లను కూడా భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది. అంతేకాకుండా, పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా ఈ-ఆంబులెన్స్‌లు, ఈ-ట్రక్కుల కోసం కూడా చెరో రూ.500 కోట్లు కేటాయించారు. రోగుల సౌకర్యవంతమైన రవాణా కోసం ఈ-అంబులెన్స్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. అదేవిధంగా, వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న ట్రక్కుల స్థానంలో ఈ-ట్రక్కులను కూడా పథకంలో చేర్చారు.

# సీఎం హోదాలో నాంపల్లి కోర్టుకు రేవంత్ రెడ్డి

పీసీసీ చీఫ్‌గా ఉన్న టైంలో ఆయన చేసిన వ్యాఖ్యలు, నిబంధనల ఉల్లంఘనలపై అప్పట్లో నల్గొండ టూటౌన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, బేగంబజార్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. విచారణలో భాగంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రెండోసారి కోర్టుకు హాజరయ్యారు. సంబంధం లేని కేసుల్లో ఇరికించారు : మూడు కేసుల్లో వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో కోర్టు ఆదేశించడంతో ఫిబ్రవరి 20న సీఎం హూదాలో మొదరిసారి కోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ తాను ఎలాంటి నేరం చేయలేదని, సంబంధం లేని కేసుల్లో ఇరికించారని రేవంత్ చెప్పారు. ఈ మేరకు న్యాయస్థానం సీఎం రేవంత్‌రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని పీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతివర్మ పేర్కొన్నారు.

# గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి

అమరావతి రావివలస ప్రజలు తమ ఆందోళనలు, ఆశలను వ్యక్తపరచడానికి ముందుకు వచ్చిన ఉత్సాహం తనను చాలా కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తన క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, వారి ఆందోళనలు, సూచనలు, అభివృద్ధి అవసరాలను వినడానికి వారితో వ్యక్తిగతంగా సంభాషించే అవకాశం తనకు లభించిందని పవన్ కల్యాణ్ తెలిపారు. అమరావతి: గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాక్షించారు. మాటమంతి, భాగస్వామ్య గ్రామీణాభివృద్ధిలో ఒక నూతన యుగమని తెలిపారు. సాంకేతికత ప్రపంచాన్ని ఒక ప్రపంచ గ్రామంగా ఏకం చేసిందని, ఇక్కడ క్షణాల్లో మైళ్ల దూరం చేరుకోవచ్చని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో పౌరులను ప్రత్యక్షంగా పాల్గొనేలా చేయడం, వారి సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకునేలా ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాటమంతి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ఓ ట్వీట్ చేశారు. ఈ చొరవలో భాగంగా, ఈరోజు(మే22) తెల్లవారుజామున, శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని రావివలస గ్రామ నివాసితులను టెక్కలిలోని స్థానిక థియేటర్‌కు తీసుకువచ్చారని పవన్ కల్యాణ్ చెప్పారు. తన క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, వారి ఆందోళనలు, సూచనలు, అభివృద్ధి అవసరాలను వినడానికి వారితో వ్యక్తిగతంగా సంభాషించే అవకాశం తనకు లభించిందని అన్నారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను హాజరైన అధికారులతో సమన్వయంతో పరిష్కరించారని చెప్పుకొచ్చారు. ఎక్కువ సమయం అవసరమయ్యే విషయాల కోసం, సమయపాలనతో సంబంధిత విభాగాలను చేపట్టాలని అభ్యర్థించారు. రావివలస ప్రజలు తమ ఆందోళనలు, ఆశలను వ్యక్తపరచడానికి ముందుకు వచ్చిన ఉత్సాహం తనను చాలా కదిలించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వారు కేవలం మాట్లాడలేదు, వారి గ్రామ భవిష్యత్తును తమ చేతుల్లోకి తీసుకున్నారు, ఇది నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ చొరవ కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఊహించిన గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025 దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముందడుగు అని ఉద్ఘాటించారు. మంత్రి అచ్చెన్నాయుడు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు రావివలస గ్రామ ప్రజలకు మద్దతుగా నిలిచారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు

# సంపాదకీయం

## ఇందిర, మోదీ... ఇద్దరూ ఇద్దరే

భారతదేశం పాకిస్థాన్ మధ్య 1971 యుద్ధం, బంగ్లాదేశ్ ఆవిర్భావంబీ 2025లో ఆపరేషన్ సిందూర్‌బీ ఈ రెండు సందర్భాల్లోనూ భారత్%-%అమెరికా మధ్య నెలకొన్న దౌత్య సంబంధాలు ప్రపంచ రాజకీయాల మీద ప్రభావం చూపాయి. భారత ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ నుంచి నరేంద్ర మోదీ దాకా, అమెరికా అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్ నుంచి డొనాల్డ్ ట్రంప్ దాకా ఈ రెండు సందర్భాల్లోనూ నేతృత్వ శైలుల మధ్య తేడాలు, దౌత్య నైపుణ్యాలు, రాజకీయ వ్యూహాలు, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అరికట్టే దిశగా భారతదేశం ఎదుర్కొన్న సవాళ్ళను విశ్లేషించడం ఒక సవాలే. 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ అనుసరించిన పాకిస్థాన్ పక్షపాత దౌత్యతంత్రంబీ 2025లో ట్రంప్ అహంభావ, అనిర్ణయాత్మక రాజకీయ వైరుధ్యం... ఇవి రాజకీయ దౌత్య అధ్యయనాల్లో చర్చకు రావాల్సిన అంశాలు. నిక్సన్‌కు యాహ్యాఖాన్ మీద ప్రేమ లేకపోయినా, అమెరికా ప్రయోజనాల కోణంలో పాకిస్థాన్‌ను వెనకేసుకొచ్చి సహాయం అందించాడు. ట్రంప్ ప్రతిస్పందన వ్యక్తిగత ఆడంబరం. భారతదేశం%-%పాకిస్థాన్ ఉద్రిక్తతల మధ్య కాల్పుల విరమణకు తానే కారకుడన్నట్లు, అదేపనిగా ఆర్భాటంగా చెప్పుకున్నాడు. డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలేని నేత. అణ్వాయుధ ఉద్వేగాలకు ఆస్కారమున్న భారత ఉపఖండం విషయంలో, అగ్రరాజ్యాధినేతగా ప్రదర్శించాల్సిన గంభీరత, వ్యూహాత్మకత చతురత ట్రంప్ మాటలోను, నడతలోను ఇసుమంతైనా లేదు. ఇది దౌత్యనీతికి విరుద్ధం. ఇందిరా గాంధీ నేతృత్వంలోని వ్యూహాత్మక, యుద్ధ%-%దౌత్యనీతి నిర్ణయాలు భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా నిలిపాయి. నరేంద్రమోదీ నేతృత్వంలో జాగరూకతతో, ఒక్కొక్క అడుగు ముందుకు వేయాల్సి వచ్చింది. అమెరికా విదేశీ విధానంలో సంభవించిన మార్పులు, అంతర్జాతీయ స్థితిగతులే దీనికి కారణం. నిక్సన్‌ను ధీరోదాత్తంగా ఎదుర్కొన్న ఇందిరా గాంధీ భారత్‌కు చరిత్రాత్మక విజయాన్ని అలవోకగా సమకూర్చారు. వర్తమాన వాతావరణానికి అనుగుణంగా, ట్రంప్ అనిశ్చితి నేపథ్యంలో, నరేంద్ర మోదీ అత్యంత జాగ్రత్తగా, స్వల్ప స్పందనతో సమయానుకూలంగా వ్యవహరించాల్సి వచ్చింది. అంతిమంగా, ఇందిర, మోదీలు ఇరువురూ, వారివారి పరిస్థితులకు అనుగుణంగా విజయాన్నే సాధించారు. నిక్సన్ వ్యూహాత్మక అమెరికాకు ప్రతినిధి. ట్రంప్ చరిత్రతో సంబంధం లేకుండా, ప్రాదేశిక సమస్యల సంక్లిష్టతను పట్టించుకోకుండా, అవగాహనా రాహిత్యంతో వ్యవహరించారు. నిక్సన్ వైఖరి చర్చనీయాంశమే అయినప్పటికీ, అది సంస్థాగత పాలనాచట్రానికి అనుగుణంగా ఉన్నది. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా స్థాయికి ఏమాత్రం తగనివి. అవి విదేశాంగ విధానాన్ని వ్యక్తిగత ఆకాంక్షలుగా మలిచే ఆందోళనకర దృక్పథాన్ని ప్రతిబింబించాయి. భారత్, అమెరికాలు కాలక్రమంలో పరిస్థితులకు అనుగుణంగా మార్పునకు గురయ్యాయి. భారత్ ఇనుమడించిన ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోతుంటే, అమెరికా దౌత్యం గణాంకాల చట్రంలో ఇరుక్కుపోయింది. లాభనష్టాలు బేరీజు వేసుకుంటూ, అసందర్భ ప్రదర్శనల దిశగా జారిపోయింది. 1971 యుద్ధం ద్వారా ఉపఖండంలో తన ప్రాదేశిక ఆధిపత్యాన్ని దృఢపరచుకున్నది భారత్. 2025 పాక్%-%భారత్ సంఘర్షణ 'ప్రదర్శనాత్మక దౌత్యానికి' ఉన్న పరిమితులను బహిర్గతం చేసింది. నిక్సన్%-%ట్రంప్, ఇందిర%-%మోదీల మధ్య తారతమ్యాన్ని, 1971%-%2025 మధ్యన చోటుచేసుకున్న విభిన్న భౌగోళిక%-%రాజకీయ ఘట్టాలను విశ్లేషణ చేయడం అవసరం. నిక్సన్, ట్రంప్‌లు భారత్%-%పాకిస్థాన్ సంక్షోభాలకు ఎలా స్పందించారు? ఇందిర, మోదీల ప్రతిస్పందనలు ఎలా భిన్నంగా అభివ్యక్తమయ్యాయి? అనేవి పరిశోధనకు అనువైన అంశాలు. వ్యూహాత్మక దౌత్యం, ప్రదర్శనాత్మక దౌత్యం మధ్య తేడాను విశ్లేషించడం, దేశవాళీ స్థాయిలో ఇందిర, మోదీల నాయకత్వ బలాన్ని, అంతర్జాతీయ వ్యవహారాలకు ఎలా అన్వయించారో గమనించడం, భారత వ్యూహాత్మక ప్రయోజనాల కోణంలో అమెరికా నాయకత్వాన్ని విశ్లేషణతో చూపడం లాంటి అంశాలన్నీ పరిశోధనకు తగినవే. బంగ్లాదేశ్ ఆవిర్భావాన్ని మిగతా ప్రపంచం ఆశ్చర్యంతో వీక్షిస్తుండగా, ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు ఆవేదనతో, ఆవేశంతో రాసిన ఉత్తరాన్ని 1971 డిసెంబర్ 17న న్యూయార్క్ టైమ్స్ 'మిసెస్ గాంధీ రైట్స్ టు ప్రెసిడెంట్: యూఎస్ కుడ్ హావ్ అవర్టెడ్ వార్' శీర్షికతో ప్రచురించింది. దశాబ్దాలపాటు గుర్తుంచుకునే అపూర్వమైన 'దౌత్యపూరిత సంభాషణగా' భావించాల్సిన ఆ ఉత్తరంలో ఇందిరాగాంధీ%-% "మేము తప్పెక్కడ చేశామో మీరు చెప్పగలరా నిక్సన్?" అని అమెరికాను ధీటుగా, సూటిగా ప్రశ్నించారు. పక్షపాతంపై వ్యంగ్య స్పందనగా కాకుండా, సహేతుకమైన విమర్శగా నిలిచిందది. ఇందిరా గాంధీ ఆవేశానికి చాలా కారణాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించడం, తూర్పు పాకిస్థాన్‌లో రాజకీయ పరిష్కారాన్ని సాధించడానికి ఇందిరాగాంధీ హెన్రీ కిసింజర్‌కు ఇచ్చిన సూచనలు విఫలం కావడం, అమెరికా అణ్వస్త్ర నౌక బంగాళాఖాతంలోకి ప్రవేశించడం, అమెరికా నుంచి వెలువడిన వ్యాఖ్యలన్నీ భారతదేశంపై అది కక్షపూరితంగా ఉన్నదన్న భావనను కలిగించడం... ఇవన్నీ కలిసి ఇందిరాగాంధీ నిక్సన్‌కు ఉత్తరం రాయడానికి దారితీశాయి. ఈ లేఖను ఆమె నేరుగా నిక్సన్‌కు పంపారు. అంతర్జాతీయంగా ఒంటరిదైనా, ఇందిరాగాంధీ నాయకత్వంలో భారతదేశం 1971 యుద్ధంలో గెలిచింది. సోవియెట్ యూనియన్‌తో స్నేహ ఒప్పందం, స్వదేశీ ఆయుధ బలం ఆధారంగా బంగ్లాదేశ్‌ను స్థాపించగలిగింది. గెలుపు తరువాత కూడా ఇందిరాగాంధీ ఓర్పుతో, సంయమనంతో, రాజనీతిజ్ఞతతో వ్యవహరించారు. "మాకు ఎటువంటి పాకిస్థాన్ భూభాగం అవసరం లేదు.తూర్పు పాకిస్థాన్‌గా ఉండి, ఇప్పుడు బంగ్లాదేశ్‌గా మారిన భూభాగం పట్లా, పశ్చిమ పాకిస్థాన్ భూభాగం పట్లా మాకు ఎలాంటి ఆకాంక్షా లేదు" అని ఆమె స్పష్టం చేశారు.

## గూఢచర్యం జాడలివిగో!



గూఢచర్యానికి నిర్దిష్టమైన రూపురేఖలుండవు. దాన్ని సకాలంలో గుర్తించటం, కట్టడి చేయటం ఆషామాషీ కాదు. మన వేషభాషలతోనేవుంటూ, నిత్యం మనతో సన్నిహితంగా మెలగుతూ ప్రాణ ప్రదమైన మన రహస్యాలను బయటికి చేరేసేవారిని ఆనవాలు కట్టడం అంత సులభం కూడా కాదు. పహల్‌గామ్‌లో గత నెల 22న అమాయక పౌరులు 26 మందిని ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నాక మన త్రివిధ దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వ హించి దాదాపు వందమందిని మట్టుబెట్టాయి. సింధూ నదీజలాల ఒప్పందంనుంచి వెనక్కి రాదల్చుకున్నట్టు ప్రకటించటంతోసహా అనేక అంశాల్లో పాకిస్తాన్‌కు ఇన్ని దశాబ్దాలుగా అందుతున్న ప్రయోజనాలను మన దేశం నిలుపుచేసింది. దానికి అనుబంధంగా దేశంలో అధికార, విపక్షాల మధ్య వాగ్యుద్ధాలు సాగటం, పహల్‌గామ్‌లో భద్రతాలోపాలపై ప్రశ్నించినవారినీ, జవాబుదారీ తనాన్ని కోరినవారినీ ఉగ్రవాద సమర్థకులుగా ముద్రేయటం మొదలైంది. ఇది అవాంఛనీయమైన పరిణామం. ఈ నేపథ్యంలో నిఘానేత్రాల కళ్లుగప్పి కీలకమైన సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరేస్తున్న 11 మందిని గుర్తించి అరెస్టు చేయటం కీలక మలుపు. అరెస్టయినవారిలో చాలామంది మధ్యతరగతి యువత. వారిలో జ్యోతి మల్హోత్రా అనే యువతి పాకిస్తాన్ గూఢచారి సంస్థలకు కీలకమైన సమా చారం అందించిందన్నది పోలీసుల అభియోగం. సామాజిక మాధ్యమాల సందడి పెరిగాక ఒక కొత్త తరం బయల్దేరింది. విచక్షణా జ్ఞానం లోపించటం, లోతైన సమాచారం లేకుండానే దేనిపైన అయినా అభిప్రాయాలు ఏర్పర్చుకోవటం, ఆధారాలున్నాయా లేదా అనేదాంతో నిమిత్తం లేకుండా సమాచారాన్ని వ్యాప్తిచేయటం, సామాజిక మాధ్యమాలపై మోజున్న యువతరానికి అలవాటుగా మారింది. సెల్‌ఫోన్‌తో దేన్నయినా చిత్రించటం, వెనకా ముందూ ఆలోచించకుండా అందరికీ చేరేయటం రివాజైంది. మనం కూడా ఏదో ఒకటి చేయాలన్న కుతూహలంతో మొదలై, అందరికన్నా ఎక్కువమంది వీక్షకుల్ని ఆకట్టుకోవటం లక్ష్యంగా మారటం, ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందటం, ప్రశంసలు, వాటి వెంబడే ఆదాయం మొదలవుతుంది. ఇక ఆ వ్యామోహం నుంచి వెనక్కిరావటం వాళ్లవల్ల కాదు. తాము చేసే పని ఏ మంచికి హాని చేస్తుందో, ఏ చెడును ప్రోత్సహిస్తుందో గ్రహించేంత సామర్థ్యం లేకపోవటం సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అయిన అత్యధిక యువతలో కనబడే ప్రాథమిక లక్షణం. ఇలాంటివారిని ఆకట్టుకుని, వీరితో సంబంధ బాంధవ్యాలు నెరపి దగ్గరకావటం పొరుగు దేశ గూఢచార సంస్థలకు సులభం. జ్యోతి మల్హోత్రా విషయంలో జరిగింది అదే. ఆమె తగిన పత్రాలను సమర్పించి ప్రభుత్వానికి తెలిసే విధంగానే పాకిస్తాన్ వెళ్లింది. అక్కడ వేర్వేరు వ్యక్తుల్ని కలిసింది. పాకిస్తాన్ జాతీయ దినోత్సవంలో పాల్గొన్నది. అక్కడున్నవారిని పరిచయం చేసింది. వారితో మాట్లాడించింది. విదేశాలకు పోవటం, అక్కడి ప్రాంతాలను సందర్శించటం, వారితో సంభాషించటం వగైరాలు సహజంగానే సాధారణ వీక్షకులకు ఎంతో ఆసక్తి అనిపిస్తాయి. జ్యోతి నిర్వహించే యూట్యూబ్ చానెల్‌కు దాదాపు 4 లక్షలమంది చందాదార్లుండటం, ఫేస్‌బుక్‌లో 3 లక్షలమందిపైగా ఆమె ఎప్పటికప్పుడు పెట్టే వీడియోలను వీక్షించటం, ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు లక్షన్నరమంది చూడటం ఇందువల్లే. తమ అరకొర పరిజ్ఞానంతో గంటల తరబడి దేనిపైన అయినా అనర్గళంగా మాట్లాడటం నచ్చటంవల్లే ఇన్నేసి లక్షలమంది వారిని అనుసరిస్తుంటారు. శత్రు దేశాల మధ్య యుద్ధాలు సరిహద్దుల్లోనే జరగవు. అవి కేవలం సైనికుల మధ్యే సాగవు. అనేక రూపాల్లో నిరంతరం కొనసాగుతుంటాయి. కనీసం జ్యోతి ప్రభుత్వానికి తెలిసేవిధంగా పాకిస్తాన్ వెళ్లింది. కానీ చడీచప్పుడూ లేకుండానే శత్రుదేశానికి అత్యంత కీలకమైన సమాచారాన్ని చేరేసేవారుంటారు. పాకిస్తాన్ హైకమిషన్‌లో ఇటీవల వరకూ పనిచేసి బహిష్కరణకు గురైన డానిష్ అనే ఉద్యోగి అడిగిన సమాచారమంతా ఆమె అందించిందని నిఘా వర్గాలంటున్నాయి. ఆ పని చేయటం పర్యవసానంగా తోటి పౌరులే ప్రమాదాల్లో చిక్కుకుంటారని, అది దేశద్రోహమని వారికి అనిపించదు. డబ్బుకు ఆశపడటం ఒక్కటే ఇలాంటి కార్యకలాపాలకు కారణం అనుకోవటానికి లేదు. వేరే దేశానికి చెందినవారు వీడియోలను చూడటం, పొగడ్తలు గుప్పించటం, తమ ప్రాంతాలకొచ్చి అక్కడి విశేషాలను కూడా చూపాలని అడగటం వగైరాలు వారిని ఆకర్షిస్తాయి. తమ ఘనత అంతర్జాతీయ స్థాయికి చేరుకుందన్న భ్రమ వారిని నిలకడగా ఆలోచించనీయదు. గూఢచర్యం కేవలం అవతలి దేశాన్ని నష్టపరచటానికో, చికాకుపరచటానికో పరిమితం కాదు. వారి ఆయుధాగారాల్లో వచ్చి చేరుతున్న రక్షణ సామగ్రి సామర్థ్యం ఏమిటో, ఎక్కడెక్కడ వారి సైనిక స్థావరాలు పనిచేస్తున్నాయో తెలుసుకోవటంతోపాటు పారిశ్రామిక, ఆర్థిక, పరిశోధనారంగాల్లో ఆ దేశం ఏం చేస్తున్నదో సమాచారాన్ని సేకరిస్తుండటం గూఢచారుల పని. పహల్‌గామ్‌లో ఉగ్రదాడి తర్వాత ఎక్కడ మన వైఫల్యం వున్నదో, అందుకు కారణమేమిటో తెలుసుకునే పనిలో ప్రభుత్వం తలమునకలై వుండగా దేశభక్తి పేరిట కొందరు మత విద్వేషాలను రెచ్చగొట్ట జూశారు. ఇప్పుడు పట్టుబడినవారి నేపథ్యం గమనిస్తే ఫలానా మతంవారే దేశద్రోహానికి పాల్పడతారన్నది ఎంత బూటకమో తెలుస్తుంది. శత్రువు కీలకమైన సమాచారాన్ని ఒడుపుగా తస్కరించగలుగుతున్నాడంటే నిస్సందేహంగా అది మన వైఫల్యం. దాన్ని కప్పిపుచ్చి అసత్యాలు ప్రచారం చేయటానికి బదులు, లోపాలను సరిదిద్దుకుని పటిష్టమైన వ్యవస్థలు రూపొందించటం వర్తమాన అవసరం.

## గెలిచింది సైన్యమే..



పాక్‌తో జరిగిన యుద్ధంలో ఎవరు, ఎంత మేరకు నష్టపోయారనే చర్చ జరుగుతున్న వేళ దాయాదిని భారత్ తీవ్రంగా నష్టపరిచినట్టు స్పష్టమైంది. భారత దళాలు సాంకేతికతలో, వైమానిక శక్తిలో ఆధిక్యతను చాటాయి. భవిష్యత్తులో తమపై ఉగ్రదాడి జరిగితే భారీ మూల్యం చెల్లించేలా చేస్తామన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని మన దళాలు నిరూపించాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరులో భారత్‌కు అంతర్జాతీయంగా ఎందుకు మద్దతు లభించలేదు? పహల్గాం ఉగ్రదాడి తర్వాత వచ్చిన సింపతీ అతి తక్కువ సమయంలోనే ఎందుకు సన్నగిల్లింది? పాక్‌కు చైనా, టర్కీ, అజర్‌బైజాన్‌లు తోడుగా నిలిచినట్టు.. కీలకమైన ఆ నాలుగు రోజుల పాటు ఏ దేశమూ మనకు ఎందుకు మద్దతుగా నిలవలేదు? అణ్వాయుధాలతో పాక్ బెదిరింపులకు దిగినప్పటికీ ఐఎంఎఫ్ మరోసారి బిలియన్ డాలర్ల రుణం ఎందుకు ప్రకటించింది? ఇలాంటి ప్రశ్నలెన్నో ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉత్పన్నమవుతున్నాయి. మే 13న కరణ్‌థాపర్‌తో జరిగిన ఇంటర్వ్యూలో మాజీ మంత్రి, సీనియర్ జర్నలిస్టు అరుణ్ శౌరి చెప్పినట్టుగా.. అంతర్జాతీయంగా మన విశ్వసనీయతను భారతీయ మీడియా తీవ్రంగా దెబ్బతీసింది. తత్ఫలితంగా అంతర్జాతీయంగా జరిగిన అభిప్రాయ యుద్ధం (పర్సెప్షన్ వార్)లో మనం ఓడిపోయాం. అరుణ్ శౌరి అభిప్రాయపడినట్టు.. ఓ వర్గం మీడియా (ప్రత్యేకించి న్యూస్ చానళ్లు) 'ఒక దేశానికి వ్యతిరేకంగా నేరం' అన్నట్టుగా రిపోర్టింగ్ చేశాయి. ఉగ్రవాదులు, పాక్, ముస్లింలను ఒకే గాటన కట్టి నాలుగైదు చానళ్లు వాస్తవాన్ని వక్రీకరించి కథనాలను వండివార్చాయి. తద్వారా దేశంలోని రెండు అతిపెద్ద సమాజాల మధ్య సంఘర్షణను మరింతగా పెంచాయి. ఆయా చానళ్ల యాంకర్లు ఉపయోగించిన భాష కూడా అసభ్యకరంగా ఉంది. ఓ చానల్‌లో ఒక వీడియో క్లిప్ ప్రసారమైంది. అందులో తనను తాను రిటైర్డ్ మేజర్‌గా చెప్పుకొన్న ఓ వ్యక్తి.. మన దేశానికి వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన ఓ ఇస్లామిక్ దేశ విదేశాంగ మంత్రిని తీవ్ర పదజాలంతో దూషించారు. ఆయన వాడిన అభ్యంతరకరమైన మాటను సదరు టీవీ స్క్రీన్‌పై చాలాసేపు చూపించారు. ఇది ముమ్మాటికీ విదేశాలతో శత్రుత్వాన్ని సృష్టించడమే. తీవ్ర నేరం కూడా. కానీ, ఆ యాంకర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీని పర్యవసానంగా రెండుమూడు రోజుల తర్వాత సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ లాంటి దేశాలు పాక్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరుకు మద్దతిచ్చాయి. యుద్ధ సమయంలో మీడియా అన్ని పరిమితులను దాటివేసింది. యుద్ధ రిపోర్టింగ్ అబద్ధాలు, యుద్ధోన్మాదంతో నిండిపోయింది. టీవీ చానళ్ల స్టూడియోలు తప్పుడు కథనాల వార్ రూమ్‌లుగా మారిపోయాయి. కల్పిత కథనాలను మీడియా ప్రసారం చేశాయి. గంటగంటకూ తప్పుడు కథనాలను ప్రసారం చేసి గందరగోళం, భయాందోళనలు సృష్టించాయి. వాస్తవాలను ప్రసారం చేసి దేశంలో నెలకొన్న పరిస్థితులను చల్లార్చకుండా.. శాంతి ఒప్పందం జరిగిన వారం తర్వాత కూడా యుద్ధోన్మాదాన్ని కొనసాగించాయి. భారత్‌కు దౌత్యపరంగా ఇబ్బందులు ఎదురవడానికి, అంతర్జాతీయంగా ఒంటరిగా మారడానికి విదేశాంగ శాఖ మంత్రిగా జైశంకర్ విఫలమవడమే ప్రధాన కారణం. అతని దూకుడు, మన కంటే ఉన్నత స్థాయిలోని దేశాలతో మాట్లాడే విధానం, విశ్వగురు ఆశయాలు అంతర్జాతీయ అంశాల్లో మన స్థాయికి సరిపోలవని గుర్తించేందుకు నిరాకరించడం, ప్రజాస్వామ్యాన్ని గుర్తించడంలో అసమర్థత, అవకాశవాదం కలగలిసి.. ప్రపంచ దేశాలు మన రాజకీయాలను, మన విధానాలను అనుమానించడానికి, మన నుంచి దూరం కావడానికి దారితీశాయి. మన పొరుగు దేశాల్లోనూ మనకు మిత్రులు లేరని పాకిస్థాన్ యుద్ధం స్పష్టం చేసింది. ప్రపంచం ఇలాంటి ఘటనలను గమనించి భారతదేశం నుంచి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదం అనే ప్రధాన కారణం వెనక్కి వెళ్లిపోయి.. హిందూ భారత్ వర్సెస్ ఇస్లామిక్ పాకిస్థాన్ అనే నెరేటివ్ తెరపైకి వచ్చింది. రాజకీయ, మీడియా వైఫల్యాల వల్ల యుద్ధభూమిలో మన సైనికులు సాధించిన విజయాలు వృథా అయ్యాయి. అవకాశవాదం, మానవ హక్కుల అణచివేత, విద్వేషం, మత జాతీయవాదంలో కూరుకుపోయిన దేశం.. నైతికంగా ఉన్నత స్థానాన్ని, అంతర్జాతీయ మద్దతును ఆశించడం కుదరదు. దీని కోసం కాదు మన సైనికులు పోరాడింది. మన సైనికులు గెలిచారు, కానీ ఒక దేశంగా మనం వారిని తీవ్రంగా నిరాశపరిచాం.

## కాళేశ్వరంపై ఇంత కంటగింపా?



కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార. దేశంలో ఏ ప్రాజెక్టు తీసుకున్నా లోపాలు తలెత్తడం సహజం. వాటిని సరిదిద్దుతూ ముందుకువెళ్లాలి. తద్వారా సాగు, తాగునీటి ఫలాలు అందుతాయి. ప్రపంచంలో అనేక నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఇలాగే జరుగుతున్నది. ప్రాజెక్టులు ప్రారంభించిన పదేండ్లలోపు మరమ్మతులకు గురవడం సాధారణ విషయం. చిన్న సర్దుబాట్ల నుంచి గణనీయమైన మరమ్మతులు రావడం సహజమే. నేల కోత, నిర్మాణ, కాలక్రమేణా తలెత్తే సమస్యల కారణంగా ఈ మరమ్మతులు అవసరమవుతాయి. తెలంగాణకు ఎత్తిపోతల పథకాలు తప్ప మరో మార్గం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకులో ఒక పియర్ (పిల్లర్) కుంగిన విషయాన్ని నాటి ప్రభుత్వాన్ని రాజకీయంగా దెబ్బతీసేందుకు అప్పటి ప్రతిపక్షాలు వాడుకున్నాయి. ఏ ప్రభుత్వమైనా ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేయాలి. కానీ, కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా తాత్సారం చేస్తూ ప్రజల ప్రయోజనాలతో ఆటలాడుతున్నది. మేడిగడ్డ పిల్లర్ కుంగింది. కానీ సుందిళ్ల, అన్నారం, బాగానే ఉన్నాయి కదా, వాటిని నింపి రైతులకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని సాగునీటిరంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. మేడిగడ్డ లోపాన్ని కారణంగా చూపెట్టి నీటిని ఎత్తిపోయకుండా 18 నెలలుగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఈ ఏడాది ఎండాకాలంలో తాగు, సాగునీటి కష్టాలు తలెత్తాయి. చేతికొచ్చిన పంటలు ఎండిపోయాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పిల్లర్ కుంగుబాటుకు సరైన కారణాలు తెలుసుకోకుండానే మధ్యంతర నివేదిక ఇచ్చిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) పూర్తి నివేదిక ఇవ్వడానికి తీవ్ర కాలయాపన చేసింది. ఇటీవల ఎన్డీఎస్ఏ నివేదికలోనూ ఎక్కడా బ్యారేజీలు పనికిరావని లేదు. కానీ, ప్రభుత్వమే అలా ప్రచారం చేస్తున్నదనే ఆరోపణలు వినవస్తున్నాయి. కాళేశ్వరంపై ఎన్నికల వేళ ఒక వర్గం చేసిన విష ప్రచారాన్నే ఇప్పటికీ కొనసాగిస్తున్నది. కాళేశ్వరం విషయంలో ఒక రకంగా, ఇతర ప్రాజెక్టుల విషయంలో మరో రకంగా వ్యవహరిస్తూ జాతీయ పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయనే విమర్శ ఉన్నది. ఎందుకంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగినప్పుడు, సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని చూస్తే ఇది స్పష్టమవుతుంది. మేడిగడ్డ నిర్మాణం లోపభూయిష్టమని, డిజైన్లు సరిగ్గా లేవని, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ కూడా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో ఎస్-ఎల్‌బీసీ, సుంకిశాల రిటైనింగ్ వాల్ ప్రమాదాలపై ఎందుకు ఎంక్వైరీకి ఆదేశించడం లేదని పౌర సమాజం ప్రశ్నిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయాలను కమిషన్ కోరినప్పుడు.. ఎన్డీఎస్ఏ నివేదిక త్వరగా వచ్చేలా, ఈ లోగా దెబ్బతిన్న పియర్‌కు మరమ్మతులు చేసి, రైతులకు సాగు నీరు ఇవ్వాలని తెలంగాణ వికాస సమితితోపాటు మరికొంత మంది జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విన్నవించారు. ఆ అభ్యర్థనలను పరిశీలించినట్టే కనిపించడం లేదు. 2020-2023 వరకు ప్రతి యాసంగి సీజన్‌లో లోయర్ మానేరు డ్యాం దిగువన ఉన్న శ్రీరాం సాగర్ ప్రాజెక్టు స్టేజీ-1, స్టేజీ- 2 ఆయకట్టు 10 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీటి భరోసానిచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు. డిసెంబర్ నుంచి మార్చి నెలాఖరు వరకు కాకతీయ కాలువ నిండుకుండలా కనిపించడం రైతుల అనుభవంలో ఉన్నది. మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు మీదుగా కాళేశ్వరం నీళ్లు లోయర్ మానేరును దాటుకొని వందలాది కిలోమీటర్లు పరుగులు పెట్టాయి. దాని ఫలితంగానే వరి ఉత్పత్తిలో గత రికార్డులను తెలంగాణ అధిగమించింది. కానీ, కాళేశ్వరంపై ఆరోపణలు చేస్తున్న రేవంత్ సర్కార్ ఆ ప్రాజెక్టుతో పని లేకుండానే ఎస్సారెస్పీ స్టేజీ- 1, స్టేజీ- 2 ఆయ కట్టుకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇస్తామని చెప్పి పంటలు చేతికొచ్చే ముందు చేతు లెత్తేసింది. ప్రభుత్వమే ప్రజల పక్షాన చొరవ తీసుకొని సత్వరమే మరమ్మతులు పూర్తిచేసి రాబోయే సీజన్‌లోనైనా పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలి. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం భూ సాంకేతిక, భూ భౌతిక పరిశోధనలు చేసేందుకు కనీసం రెండేండ్ల సమయం పడుతుంది. ఆ తర్వాత నివేదిక రూపొందించేందుకు ఆరు నెలలు, అనంతరం మరమ్మతులు చేసేందుకు మరికొంత సమయం పడుతుంది. ఈ లెక్కన రాబోయే మూడేండ్ల పాటు కాళేశ్వరం నీటిని వినియోగించుకునే అవకాశం లేదు. పరిశోధనలు, నివేదిక, మరమ్మతులకు ఎంత సమయం పడుతుందనే విషయమై ప్రభుత్వానికి ఒక అంచనా ఉన్నదా? ఉద్దేశపూర్వకంగానే మూడేండ్ల పాటు తెలంగాణను ఎండబెట్టాలని సర్కారు నిర్ణయించిందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఆరున్నర దశాబ్దాల పాటు గోదావరి జలాలను సముద్రంపాలు, ఆంధ్రాపాలు చేసినట్టుగానే.. ఈ ప్రభుత్వం ఉన్నంతకాలం గోదావరి నీటిని వారికే మలపదలుచుకున్నట్టు కనిపిస్తున్నది. కాళేశ్వ రంలోని మూడు బ్యారేజీల నిర్మాణ పనులు 2016లో ప్రారంభమై 2019లో పూర్తయ్యా యి. అంటే బ్యారేజీల నిర్మాణానికి పట్టిన కాలం మూడేండ్లు. కానీ, మూడు పిల్లర్లను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఐదేండ్ల సమయం తీసుకుంటుండటం హాస్యాస్పదం.

## తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ ని కలిసిన ఎమ్మార్పీస్ బృందం




సత్యవేడు :, సత్యవేడు మండల నూతన తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ ని ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిపట్టు రాఘవయ్య గురువారం నాడు తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అనంతరం రాగిపట్టు రాఘవయ్య మాట్లాడుతూ దళిత వాడలలో జరిగే ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాలు క్రమం తప్పకుండా జరపాలని, అదేవిధంగా నియోజకవర్గం కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని మంత్రి అయిన డాక్టర్ బాబు జగజ్జివన్ రామ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించి ప్రభుత్వ నిధులతో భవనన్ని నిర్మిచాలని తహసీల్దార్ కి విజ్ఞప్తి చేశారు. యలై పూడ్చింది బుక్ రచయిత పల్లిపట్టు నాగరాజు తహసీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసి బుక్ ను అందించడం జరిగింది అనంతరం నూతన తాసిల్దార్ రాజశేఖర్ సానుకూలంగా స్పందిస్తూ నాదృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు వెంటనే తక్షణం పరిష్కార మార్గం దిశగా ముందుకెళతానని హామీ ఇచ్చారు

## దళిత విద్యార్థి పై దాడి ప్రజాస్వామ్యాని కె గొడ్డలి పెట్టు

బిటెక్ విద్యార్థి జేమ్స్ ని చిత్రహింసలు పెట్టిన వారిని వెంటనే శిక్షించాలి

అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు

బాల గురవం భరణి బాస్



వరదయ్య పాలెం : తిరుపతి చంద్రగిరి లోని శ్రీ విద్యానికేతన్ మోహన్ బాబు కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం జేమ్స్ ను కిడ్నాప్ చేసి దారుణంగా కొట్టి కులం పేరుతో దూషించి, మానవ మృగాళ్ల ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల గురవం భరణి బాస్ డిమాండ్ చేశారు, గురువారం నాడు అయన మీడియా తో మాట్లాడుతూ దళిత విద్యార్థి జేమ్స్ ఉన్నత చదువులు బిటెక్ చదివి గొప్ప వ్యక్తిగా తన తల్లిదండ్రులకు, సమాజానకి మంచి పేరు తెచ్చి పెట్టాలని చదువుతుంటే అల్లరి అగ్ర ముకలు జేమ్స్ పై దాడి చేసి విసక్షరహితంగా కొట్టి గాయపరిచి మనిషిగా పుట్టిన వాడు ఎవడు చేయలేనంత కిరాతకంగా ఆయన ను హింసించడం ఎంతవరకు సమంజసం మనము ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా అన్న అనుమానం రాక తప్పలేదు, దీనిపై వెంటనే ప్రభుత్వము స్పందించాలి జేమ్స్ ని కిడ్నాప్ చేసి దారుణంగా కొట్టి హింసించి అవమానించిన వారు ఎంతటి వారైనా వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యంలో ఇలాంటివి మరలా పునరావత్వం కాకుండా చూసుకోవాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వంపై ఉందని జేమ్స్ కి న్యాయం జరగకపోతే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని , ఇది ప్రజాస్వామ్యంలో కరెక్టేనా అని తిరుపతి జిల్లా అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగురవం భరణి బాస్ మండిపడ్డారు

## కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో నంద్యాల జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ ప్రత్యేక పూజలు..




ఎస్.కొత్తూరు. : ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామకృష్ణ, అర్చకులు సురేష్ శర్మ, క్రిష్ణయ్య శర్మ స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ కు పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి.




కర్నూలు క్రైమ్ : : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ మధు సుధన్ గౌడ్ , కర్నూలు సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది, హెూంగార్డ్స్ తో కలిసి కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని షరీన్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్స్ , ట్రబుల్ మాంగర్స్ ఇళ్లల్లో తనిఖీలు చేశారు. పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 12 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. షరీన్ నగర్ ప్రజలతో నాల్గవ పట్టణ సిఐ మధుసుధన్ గౌడ్ మాట్లాడుతూ ... నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.

## వైభవంగా కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి రథోత్సవం




### పూజారి వడ్ల ప్రహాల్లాదు

తుగ్గలి : కిష్టాపురం కొండలలో వెలసిన కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను వడ్ల కుటుంబం వారి ఆధ్వర్యంలో ఘనంగా, భక్తిశ్రద్దలతో జరిగాయని పూజారి వడ్ల ప్రహాల్లాదు తెలిపారు. గురువారం మండలకేంద్రమైన తుగ్గలిలో ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి వడ్ల కుటుంబం వారు కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి మూలముర్తికి పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, తమలపాకుల పూజలు, అర్చనలు చేసి మంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదల వితరణ గావించారని తెలిపారు. ఉదయం పది గంటలకు కళశోత్సవము కార్యక్రమం నిర్వహించి, భక్తులకు అన్నప్రాసద వితరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. సాయంత్రం కుంభోత్సవము నిర్వహించి, సుందరంగా అలంకరించిన రథాన్ని భక్తజనుల జై సీతారామ్ నినాదాలతో రథోత్సవము కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రతిమను ట్రాక్టర్ పై వేంజేసి, తుగ్గలి గ్రామ ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి భజన పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి పోలీసులు గట్టి బందొబస్తు నిర్వహించారు.

## కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శం

### అత్యంత వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు



కర్నూలు : కార్యసాధకుడికి హనుమంతుడే ఆదర్శమని, ప్రత్యేకించి యువత ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవాలంటే హనుమంతుని పట్టుదల పరాక్రమం అలవరచుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకుడు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. గురువారం హనుమజ్జయంతిని పురష్కరించుకుని ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో హనుమాన్ జయంతి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్ల లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, హెూలగుంద లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మద్దికేర మండలం, బురుజుల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరులోని శ్రీ రామాలయం, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, మిడుతూరు మండలం, కలమందలపాడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆంజనేయ స్వామికి అభిషేకం, సింధూరాభిషేకం, ఆకుపూజ, విశేషాలంకరణలు, సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయణం, భజనలు, తదనంతరం వక్తలచే హనుమజ్జయంతి విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు వినిపించారు.

## ఆలూరు నియోజకవర్గం లో ప్రధాన సమస్యలను తీర్చాలని తీర్మానం



ఆలూరు : ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి, హాలహర్వి , ఆస్పరి, దేవనకొండ, హెూలగుంద,ఆలూరు మండలాల ప్రజలు, గ్రామాలలోని ప్రధాన సమస్యలు గురించి గురువారం ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ జిల్లా మహానాడు సభలో జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజు,జిల్లా నాయకులకు ఆలూరు నియోజకవర్గం ప్రధాన సమస్యలను జిల్లా మహానాడులో జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డి సమక్షంలో వీరభద్ర గౌడ్ తీర్మాన పత్రాలను సమర్పించారు.ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాల ప్రధాన సమస్య తాగునీటి సమస్యలను తొందరగా పరిష్కరించాలని , వేదావతి ప్రాజెక్టు పూర్తి చేయాలని, నగరడోణ రిజర్వాయర్ నుపూర్తి చేయాలని, అలూరు పట్టణం నందు ఉన్న చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్గా మార్చి మండలంలో పలు గ్రామాల కు తాగునీటి సమస్యను తీర్చాలని, ఆలూరు నియోజకవర్గ రైతుల ప్రధాన సమస్య అయిన జింకల బెడదనుండి పంటలను కాపాడడానికి జింకల పార్కు ఏర్పటు చేయాలని, చిప్పగిరి మండలం 145 కి.మీ పరిధిలో హంద్రీనీవా కాలువ కింద ఉన్నటువంటి రైతుల సాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని తూమును ఏర్పాటు చేయాలని, అలూరు నియోజకవర్గ వాల్మికి నాయకుల, సోదరుల విన్నపం మేరకు వాల్మికి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, నియోజకవర్గంలో బాలుర, బాలికల విద్యా, ఉన్నతికోసం బిసిబాలుర, బాలికల, ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల లుఏర్పాటు చేయ లని,, అరికెర గురుకుల పాఠశాలలో సైన్సు గ్రూపులు ప్రవేశ పెట్టాలని , అలూరు మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరియు ఐటిఐ కళాశాలకు స్థలాలు కేటాయించి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని, వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ ప్రజలకు ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం చేపట్టాలని, 2014-2019 నాటి ప్రభుత్వ కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు మంజూరు చేయాలని, దేవనకొండ మండలం పందికోన రిజర్వాయర్ నుండి 2014-2019లో 46 వేల ఎకరాలకు ప్రతిపాదించడం జరిగింది. అయితే అప్పటి మన ప్రభుత్వం ప్రధాన కెనాల్ ను పూర్తి చేసి 20 వేల ఎకరాలకు నీరందించి మిగతా 26 వేల ఎకరాలకు ఇప్పుడు పిల్ల కాలువలు తీసి నీరందించాలని, దేవనకొండ మండలం గుండ్లకొండ పంప్ హౌస్ నుండి పి.కోటకొండ వరకు పిల్ల కాలువలు తీయాలని , దేవనకొండ మండలంలో 44 రెవెన్యూ గ్రామాలకు 65 వేల జనాభా ఉన్నారు.కావున సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో అలూరుకు చెందిన జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి బి.సురేంద్ర గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబాన్ని పార్టీ ఆదుకోవాలని, నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి వారికి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని తీర్మాణ పత్రాన్ని జిల్లా నాయకులకు

## యోగ ఆంధ్రా యాప్ లో 7లక్షల మందిని రిజిస్టర్ చేయించండి

(ప్రతి మండలంలో 200 మంది యోగ శిక్షకులుగా శిక్షణ ఇవ్వాలి)

(జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా)





నంద్యాల : మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాముఖ్యత ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చిందని... ఈ మేరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో యోగ ఆంధ్రా - 2025 కార్యక్రమాల అమలుపై ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు యోగ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకొస్తూ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో 7 లక్షల మందిని యోగ ఆంధ్రా యాప్ ఈ నెల 27వ తేదిలోగా నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2014లో ఐకారాజ్య సమితి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేలా తీర్మానం చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేది నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం జూన్ 21వ తేదీన వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేది నుండి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా నుండి గుర్తించిన యోగ గురువులు, శిక్షకులకు ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ యోగ ఇన్స్టిట్యూట్ నుండి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని... ఈ అంశంలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ పట్టణాల్లో జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో యోగా నేపథ్యానికి సంబంధించి ఆకర్షణీయమైన పెయింటింగ్స్ వేయించాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా 4 పర్యాటక ప్రాంతాల్లో కూడా యోగ ఆంధ్రా కార్యక్రమాలు నిర్వహించాలని...అందులో శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో మే 31వ తేదిన, జూన్ 7వ తేదీన మహానంది దేవస్థానం ప్రాంగణంలో, జూన్ 13వ తేదీన బెల్లం గుహల వద్ద, జూన్ 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో జూన్ 16వ తేదీన 5 వేల మంది విద్యార్థులతో యోగ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన కూడా 75 సంవత్సరాలు పైబడిన వారిని కూడా యోగ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా ఈ 26వ తేది నుండి 30వ తేది వరకు గ్రామ స్థాయిలో యోగ ఫర్ ఆల్ కాన్సెప్ట్ పై పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలను జూన్ 2వ తేది నుండి 7వ తేది వరకు మండల స్థాయి జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందినవారు జిల్లా స్థాయిలో జూన్ 9వ తేది నుండి 14వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద యోగ ఆంధ్రా-2025 కు సంబంధించి పోస్టర్లను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.

## బాలుడి వెంకటేష్ మృతి కేసులో ముగ్గురుఅరెస్ట్




సత్యవేడు : గుడూరు మండలం నెలటూరు పంచాయతీ చవటపాలెం గిరిజన కాలానికి చెందిన అంకమ్మ కుమారుడు వెంకటేష్ మృతికి సంబంధించిన కేసులో స్థానిక పోలీసు అధికారులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.గురువారం స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో సిఐ మురళినాయుడు పర్యవేక్షణలో ముగ్గురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బాలుడు వెంకటేష్ మృతికి సంబంధించి సత్యవేడు మండలం నరసరాజ అగ్రహారం చెందిన ముత్తు(60) ధనభాగ్యం (55), రాజశేఖర్(32) ముగ్గురిని అరెస్టు చేశారు.చవటపాలెంకు చెందిన చెంచయ్య భార్య అంకమ్మకు చెంచుకృష్ణయ్య, రామలక్ష్మమ్మ, వెంకటేష్ ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత మూడు నెలల క్రితం నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం తుర్కుపల్లి గ్రామంలో శివరాంరెడ్డి వద్ద పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఇందుకుగాను 10000 రూపాయలు అంకమ్మకు చెల్లించడంతోపాటు ఆమె ప్రకాష్తో సహజీవనం కొనసాగిస్తుంది.ఇదే సమయంలో అంకమ్మ తల్లిదండ్రులు సత్యవేడులో బర్రెలు కాపలాదారులుగా పనిచేస్తున్నారు.ఈ నేపథ్యంలో బర్రెలు మేపుకుంటూ ధనభాగ్యం పరిచయమైంది. తమ ఇంట్లో బర్రెలు మేపేందుకు ఎవరైనా ఉంటే చెప్పండి అంటూ అంకమ్మ తల్లిదండ్రులకు చెప్పారు. ఈ క్రమంలోనే తన కూతురు అంకమ్మ ఉందంటూ చెప్పడంతో వెంటనే 15000 వేతనం ఇవ్వడానికి ముత్తు అంగీకరించారు.అయితే అప్పటికే శివరామిరెడ్డి వద్ద పిల్లలతో సహా అంకమ్మ పనిచేస్తుంది.దీంతో శివరామ రెడ్డికి చెల్లించాల్సిన మరో 10 వేలు చెల్లించి అంకమ్మ కుటుంబాన్ని రప్పించడంతో బాతులు మేపుతున్నారు. ఆ యితే ఏడాది క్రితం భర్త చెంచయ్య చనిపోవడంతో అంకమ్మ ఇక్కడి నుంచి సొంత ఊరికి బయలుదేరింది.అయితే తమకు చెల్లించాల్సిన పూర్తి సొమ్మును చెల్లించి వెళ్లాలని ముత్తు పట్టు పట్టడంతో విధి లేని పరిస్థితుల్లో 9 ఏళ్ల బాలుడు వెంకటేష్ను ఇక్కడే ఉంచి వెళ్లిపోయారు.కానీ అంకమ్మ తరచూ కుమారుడు వెంకటేష్తో ఫోన్లో మాట్లాడడం జరుగుతోంది.అయితే ఇదే అదునుగా భావించిన ముత్తు బాలుడు వెంకటేష్తో

వెట్టి చాకిరి చేయించుకోవడం,దుర్భాషలాడడం కొనసాగుతూ ఉండేది.

క్రమంలోనే బాతులను మేపడానికి బాలుడు వెంకటేష్ను తీసుకొని కంచి వద్దకు వెళ్లారు.అక్కడే కొంతకాలం మఖం వేశారు.అయితే కుమారుడు వెంకటేష్తో మాట్లాడడానికి తల్లి అంకమ్మ ప్రయత్నించడంతో కుమారుడు కనిపించడం లేదంటూ ముత్తు షాకింగ్ న్యూస్ ఇచ్చారు.దీంతో ఆందోళన చెందిన అంకమ్మ సత్యవేడు పట్టణానికి చేరుకుని కుమారుని గురించి ఆరా తీయడంతో పాటు ముత్తును నిలదీసింది. అయితే ఫలితం లేకపోవడంతో దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో మే 19వ తేదీ ఫిర్యాదు చేశారు.దీంతో పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో విచారణ చేయడంతో గుట్టు రట్టు అయ్యాయి.కంచిలో ఉన్న బాలుడు వెంకటేష్ అస్వస్థకు గురి కావడంతో ఏప్రిల్ 11వ తేదీనవ తేదీన కంచికి సమీపంలో లింగ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే కోలుకోకపోవడంతో బాలుడు వెంకటేష్ ఏప్రిల్ 12వ తేదీన మృతి చెందారు.దీంతో ముత్తు తమ పిల్లలను రప్పించుకొని గుట్టు చప్పుడు కాకుండా కంచి వద్ద పాలేరు నదిలో పూడ్చి పెట్టేశారు. సమాచారం తల్లికి తెలిస్తే పెద్ద కేసులు అవుతుందని ఆందోళన చెంది ఈ పనికి ఓడి కట్టారు.అయితే విచారణలో నిందితుడు ముత్తు అసలు నిజాన్ని బయట పెట్టారు. దీంతో స్థానిక పోలీస్ అధికారులు కంచికి చేరుకొని అక్కడ అధికారుల సమక్షంలో మృతదేహాన్ని వెలికి తీయడంతో పాటు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం చెంగల్పట్టు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ నేపథ్యంలోనే ముగ్గురు నిద్దుతున్న అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు స్థానిక సీఐ మురళి నాయుడు చెప్పారు.

## అదానికి దోచి పెట్టడానికే ఈ స్మార్ట్ మీటర్లు




కర్నూలు : : రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్న ఆదానికి దోచి పెట్టేందుకే స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ. టి. రాముడు అన్నారు కర్నూలు నగరంలోని 43 వ వార్డు ఇందిరా గాంధీ నగర్, పీవీ నరసింహారావు నగర్, ఇల్లూరు నగర్ మొదలగు ప్రాంతాలలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ. టి.రాముడు. నగర కమిటీ సభ్యులు ఎం .భాస్కర్. వై .నగేష్.వి.శంకర్ వార్డు నాయకులు ఏ .శ్రీనివాసులు. యు. విజయ్ కుమార్. ఎస్ .రోశయ్య. ఆర్. మద్దిలేటి. కె .విక్రమ్. డేవిడ్, సుధాకర్, ఎస్ .హుస్సేన్ భాష. ఎస్ జమాల్ వార్డు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తూ స్మార్ట్ మెటాలను వ్యతిరేకించాలని పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సిపిఎం పార్టీగా వేసిన స్టిక్కర్లను ఇంటింటికి కరిపించడం జరిగింది ప్రజలు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వం వేసిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ స్మార్ట్ మీటర్లు వద్దు అని సిపిఎం పార్టీ చేపట్టిన పోరాటానికి మద్దతు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉన్న కూటమి టిడిపి ప్రభుత్వం ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ మిత్రుడు పదానికి దోచిపెట్టి అందుకే స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని విమర్శించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే ప్రజలకు ఇచ్చిన మాటను పక్కనపెట్టి విద్యుత్ చార్జీల భారాన్ని ట్రూఆఫ్ చార్జీలో భారాన్ని ప్రజలపై వేశారని విమర్శించారు ప్రజలపై వేసిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని ఇంటింటికి స్మార్ట్ మీటర్ పెట్టే ఆలోచన విరమించుకోవాలని లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో 43 వ వార్డు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చిరునవ్వుల చిన్నారి ఆద్యశ్రీ మూడవ వసంతం.




పీలేరు : చిరునవ్వుల చిన్నారికామాక్షి ఆద్యశ్రీ మూడవ వసంతంలోకి అడుకెడిన సందర్భంగాసోమవారం మదనపల్లి లో నానమ్మ కామాక్షి శారద నాన్న నాన్న రామనారాయణ తండ్రి కామాక్షి నాగేంద్రబాబు తల్లి సునీత అత్త మనీషా బాబాయ్ బాలాజీ మూడు కిలోల కేక్ అద్యశ్రీ చేత కట్ చేపించిఅందరికి పంచిపెట్టి అనంతరంఅన్న ప్రసాద వితరణకావించారు. ఉదయం ఆద్యశ్రీ పేరు మీద శివాలయంలో అర్చనలు పూజలు చేయించారు భగవంతుని ఆశీస్సులు కుటుంబ సభ్యుల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని కోరుకున్నారు అనంతరం బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులు ఆద్యాశ్రీకి మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి పట్టణ అధ్యక్షులుగా మహబూబ్ బాషా



రేణిగుంట, : తెలుగుదేశం పార్టీ రేణిగుంట పట్టణ అధ్యక్షుడిగా మహబూబ్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ కమిటీ, అధ్యక్షులు నియమకాలలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రేణిగుంట పట్టణ అధ్యక్షుడుగా మహబూబ్ బాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్ష పదవిని అందజేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మండల పట్టణ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మైనార్టీ కార్పొరేషన్ రుణాలను ముస్లిం మైనార్టీలును సద్వినియోగం చేసుకోనీ అభివృద్ధి చెందాలని మహబూబ్ బాషా కోరారు.

## టిడిపి మండలాధ్యక్షుడుగా ముని చంద్రారెడ్డి

రేణిగుంట, : తెలుగుదేశం పార్టీ రేణిగుంట మండల అధ్యక్షుడుగా ముని చంద్ర రెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో పార్టీ మండల అధ్యక్ష పదవిని అందజేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మండల పట్టణ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



# శ్రీ సత్య సాయి జిల్లా గర్వించదగిన ఘనత

## డా. ఆరేటి శివయ్య అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక



పుట్టపర్తి : శ్రీ సత్య సాయి జిల్లా, పాతదేవరపల్లి గ్రామానికి చెందిన డా. ఆరేటి శివయ్య శాస్త్రీయ రంగంలో విశిష్టమైన ఘనతను సాధించారు. ఆయన యస్.కె. యూనివర్సిటీ లో ఎం ఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసి, అనంతరం దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అయిన ఐఐటి బొంబాయ్ లో ఆచార్య సి.పుల్లారావు ఆధ్వర్యంలో డాక్టరేట్ పీహెచ్డీ సాధించారు.ప్రస్తుతం డా. శివయ్య గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఇటీవలి కాలంలో డా. శివయ్యను జపాన్ దేశంలో మే 25 నుండి 30, 2025 వరకు నిర్వహించనున్న19వ మ్యాక్రోసైక్లిక్ మరియు సూపర్ మాలికులర్ కెమిస్ట్రీ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే వక్తగా ఎంపిక చేయడం ఆయన ప్రతిభకు నిదర్శనం.ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న రసాయన శాస్త్రవేత్తలు పాల్గొంటారు. భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ డా. శివయ్య పాల్గొనడం జిల్లా, రాష్ట్రానికి గర్వకారణం.డా. శివయ్యను అభినందిస్తూ శాస్త్రీయ వర్గాలు, విద్యావేత్తలు, గ్రామస్తులు,శివయ్య గారి కుటుంబ సభ్యులు, సహచరులు ఈ అవకాశాన్ని ఎంతో సంతోషంగా భావిస్తున్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## :- యంకే నాగరాజురావు



పత్తికొండ : హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు యంకే నాగరాజురావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో వెలసిన శ్రీరాముల దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అంజినేయ స్వామి మూలవిరాట్టు కి పంచామృత అభిషేకాదులు నిర్వహించి, నూతనపట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, తమలపాకులతొ ఆకుపూజ చేసి, ప్రత్యేక అర్చనలు చేసి గంధపుష్ప ధూపదీప మహానైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకొని పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి.





పీలేరు : పీలేరు ఎర్రంరెడ్డిగుట్ట శ్రీ అభయహస్త హనుమాన్ దేవాలయంలో గురువారం హనుమజ్జయంతి సందర్భంగా జడ్పిటిసి సభ్యులు ఏటి రత్నశేఖర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. స్వామివారికి విశేషాలంకరణలు చందనంతో ప్రత్యేకంగా అలంకరించారు. తమలపాకుల హారం వడమాల వేసిపుష్పాలతో అత్యంత వైభవంగా అలంకరించిభక్తులకు దర్శనభాగ్యంతీర్థ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ కావించారు. ఆలయన్నంత దేదీప్యమానంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు సాయంత్రం స్వామివారిని మేళ తాళాలు డప్పు వాయిద్యాలు బాణాసంచాల మధ్య పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు ప్రసాద వితరణ కావించారు. ఆలయమంతా జైశ్రీరామ్ జై వీరాంజనేయ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అశోక్ స్వామి భక్తులు ధనంజయరాజు దంపతులు, హరి దంపతులు లక్ష్మీనారాయణ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని త్వరలోనే అమలు.



కర్నూలు : : కర్నూలు నగర శివారులోని నందికొట్కూరు రోడ్డులో ఉన్న కమ్మ సంఘం కల్యాణ మండపంలో కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి ఆధ్వర్యలో నిర్వహించిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎం. పి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని త్వరలోనే అమలు చేస్తామన్నారు. .గత వైసీపీ ప్రభుత్వం బీసి లను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించరు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులాల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులను కేటాయిం చిందన్నారు.. ఎన్నికల్లో సైతం బీసీ లకు అధిక సీట్లు ఇచ్చింది టిడిపినేనన్నారు... త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని, ఈ చట్టం ద్వారా బీసీ లకు అన్ని విదాలుగా రక్షణ కలుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆ నాడు




ఎన్.టి.ఆర్ గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారని.. బీ సీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమవు తుందన్నారు..ఇక జిల్లాను ఇరిగేషన్ పరంగా, పారి శ్రామికంగా అభివృద్ధి చేస్తామన్న అయన , నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం కలసి కట్టుగా పని చేయాలని సూచించారు .. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కే ఈ ప్రభాకర్ , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర రెడ్డి పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ , కేడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి , కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు డి.సి.ఎం.ఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్ , ఆదోని , ఆలూరు , మంత్రాలయం , టిడిపి నియోజకవర్గాల ఇంచార్జీ లు మీనాక్షి నాయుడు , వీరభద్ర గౌడ్ , రాఘవేంద్ర రెడ్డి , పి హనుమంతరావు చౌదరి, జేమ్స్,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు , డైరెక్టర్లు , పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు...

# హాకీ మైదానం కు... స్థల పరిశీలన.

-ప్రతిష్టాత్మక హాకీ క్రీడకు కొత్త ఊపు.

-ధర్మవరం లో హాకీ టర్ఫ్ ఏర్పాటు.

-మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అభివృద్ధికి మరో మెట్టు.

-సత్యకుమార్ యాదవ్ సంకల్పంతో ధర్మవరంలో హాకీకి పునర్జన్మ.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక సహకారంతో ధర్మవరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హాకీ టర్ఫ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ధర్మవరం బీజేపీ నియోజకవర్గ హిందూ టైగర్ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ మరియు ఇతర అధికారులతో కలిసి హరీష్ బాబు ధర్మవరం పట్టణ పరిధిలోని ఎర్రగుంట్ల, పోతుకుంట కాలనీ, తారకరామాపురం, వంటి మూడు ప్రాధాన్యత గల ప్రాంతాల్లో స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ....... ఇది కేవలం ఒక క్రీడా మైదానం మాత్రమే కాదు. ఇది ధర్మవరం యువతకు అవకాశాల తలుపులు త్రాసే అరుదైన అవకాశంగా నిలవనుంది. మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టితో మరియు క్రీడల అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో, మన ప్రాంతంలో హాకీ వంటి ప్రాచీన మరియు ప్రతిష్ఠాత్మక క్రీడకు కొత్త ఊపునిచ్చే విధంగా ఈ టర్ఫ్ నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే స్థలం ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యచరణ ద్వారా ధర్మవరం యువతకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకునే సదవకాశం లభించనుంది. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో ఈ ప్రక్రియ దానికి మరో సాక్ష్యంగా నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, సర్వేర్, అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్, అరవింద్ గౌడ్, బి. గౌరీ ప్రసాద్, సీనియర్ కోచ్ హస్సేన్, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండా మోసిన ఏ ఒక్కరికి అన్యాయం జరగదు

ఇది మీరిచ్చిన విజయం..

మీ కోసమే పని చేస్తాను

పరిటాల రవి స్ఫూర్తితో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేసుకుందాం

మినీ మహానాడు వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

తిరుమల దేవర దేవస్థానం వద్ద రాప్తాడు మినీ మహానాడు

వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు..

అంతటా పసుపుమయం

పలు కీలక తీర్మాణాలకు ఆమోదం..

సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం






రాప్తాడు : పసుపు జెండా మోసి.. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం వద్ద ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, అబ్జర్వర్ కృష్ణమ్మ, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, వివిధ విభాగాల నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా తిరుమల దేవర, ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు హాజరయ్యారు. అక్కడ పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన తర్వాత మహానాడుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తాను ఈ విధంగా వేదిక మీద మాట్లాడుతున్నానంటే దానికి కారణం ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఆరోజు పరిటాల రవీంద్రని ఎన్టీఆర్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఆ తర్వాత ఇక్కడ పార్టీని రవి ఎంతో బలంగా మార్చారన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వకూడదని కొందరు అడ్డుపడినా ఎన్టీఆర్ పరిటాల రవికి మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఆ తర్వాత నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా.. ఐదేళ్ల పాటు మంత్రిగా అవకాశం వచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు వలనేనన్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడ్డారన్నారు. వైసీపీ ఎన్ని కష్టాలకు గురి చేసినా, కేసులు పెట్టినా బెదరకుండా పార్టీలో పని చేశారన్నారు. వారి కష్టం వలన నాకు భారీ మెజార్టీ వచ్చిందన్నారు. నా గెలుపు కోసం పని చేసిన ఏ ఒక్క నాయకుడు, కార్యకర్తలను మరవనన్నారు. ఇప్పటికే కొంత మందికి వివిధ రూపాల్లో న్యాయం జరిగిందని.. ఇంకా మిగిలిన వారికి కూడా ఈ నాలుగేళ్లలో కచ్చితంగా న్యాయం చేస్తానన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న విషయాల్ని మనసులో పెట్టుకోవద్దని.. అంతా సమిష్టిగా పని చేయాలన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయం అని.. మీ కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దుర్మార్గాలు అన్నీ ఇన్నీకావని.. మన అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే మహిళా కార్యకర్తలతో సహా అంతా





రోడ్డెక్కారన్నారు. చివరకు ప్రాణ త్యాగలకైనా సిద్ధంగా నిలిచారన్నారు. ఇటు తోపు బ్రదర్స్ వలన మన కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వారు చేసిన దౌర్జన్యాలను ఎదుర్కొని నిలిచామన్నారు. అయితే మరో ఏడాదిలోపు స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తాయని.. ఆ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి చేయాలన్నారు. ఆరోజు పరిటాల రవీంద్ర జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేశారని.. అదే స్ఫూర్తితో మనం కూడా ఏకగ్రీవం దిశగా పని చేయాలని సూచించారు....

### రాప్తాడులో మళ్లీ అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తోంది

గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం అన్నది మచ్చుకైనా కనిపించలేదన్నారు. పైగా వచ్చిన పరిశ్రమలు వెల్లగొట్టి.. భూములు కాజేస్తూ.. పాలన సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ఒక నెలకు 47వేల 186మందికి, సుమారుగా 21 కోట్ల 9లక్ష రూపాయలు పంపిణీ ఇస్తున్నామన్నారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు ద్వారా 42 కిలోమీటర్లు సి.సి.రోడ్లు నిర్మాణాం, 108 కిలోమీటర్లు బి.టి.రోడ్లు నిర్మాణాం మొత్తం వంద కోట్ల వరకు ఖర్చు చేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ కింద ఇంతవరకు 269 లబ్దిదారులకు గాను 2 కోట్ల 60 లక్షలు పంపిణి చేశామని.. ఎల్ఓసీ కింద ముగ్గురికి 11 లక్షల 25 వేలు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్బన్ సిటీ, తోపుదుర్తి, గొరిదిండ్ల, ముత్తవకుంట్ల గ్రామాలలో 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం, వందల సంఖ్యలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, గోకులం షెడ్స్, డ్రిప్ స్ప్రింక్లర్లు 10ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు వచ్చేలా చేశామన్నారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. మొదటి సంతకమే మెగా డీఎస్సీ పైన పెట్టారు.. 16 వేలకు పైగా టీచర్ పోస్టులు,రాష్ట్రంలో 200 అన్న క్యాంటీన్లు, ప్రజల ఆస్తిని కాజేసే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం కింద 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. దీంతో పాటు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలైన జీడిపల్లి - పేరూరు ప్రాజెక్టు, అనంతపురం రూరల్ పరిధిలోని నడిమివంకకు రక్షణ గోడ, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో తహసీల్దార్, హౌసింగ్ నిర్మాణంలో రాక్రీట్ సంస్థ పేరుతో మాజీ ఎమ్మెల్యే తోపు చేసిన అక్రమాలపై విచారణ వేగవంతం, కనగానపల్లి మండలంలో సోలార్ మరియు పవన విద్యుత్ పరిశ్రమలు రామగిరి బంగారు గనులను తెరిపించడం, జాకీ పరిశ్రమ వంటి 22అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మాణాలను ఆమోదించారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు..

### పరిటాల రవి స్ఫూర్తితో పని చేయండి.. అధ్యక్షుడు, అబ్జర్వర్

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పేరు చెబితే ఎక్కడైనా గుర్తొచ్చేది పరిటాల రవీంద్ర పేరు అని.. ఆయన ఒక బ్రాండ్ గా మారారని హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ కృష్ణమ్మ అన్నారు. ఆయన ఏవిధంగా ఆ రోజు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని నిలబడ్డారో.. మనం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మినీ మహానాడు అంటేనే మనకు ఒక పండుగ లాంటిదని.. ఈ పండుగ వాతావరణంలోనే మనం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ లో అమలు చేసే విధంగా పని చేయాలని సూచించారు. భవిష్యత్ వైసీపీ నుంచి రాష్ట్రానికి శాశ్వతంగా విముక్తి కల్పించే దిశగా కార్యకర్తలు పని చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం గురించే ఆలోచిస్తున్నారని వారు స్పష్టం చేశారు...

# మునిసిపాలిటీ కి ప్రత్యేక అభివృద్ధి నిధులకు... మంత్రి చొరవ.

-ధర్మవరం మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.4.30 కోట్ల నిధుల మంజూరు.

-మంత్రి ప్రత్యేక చొరవతో - ధర్మవరం మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.4.30 కోట్ల నిధుల మంజూరు.

-ధర్మవరం ప్రజల ఆశల పరిరక్షకులు, ధర్మవరం అభివృద్ధికి దిశ, నిర్దేశకులు.

-రాష్ట్ర విద్యా, వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.






ధర్మవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. 15 వ ఆర్థిక సంఘం మార్గంలో రూ.4.30 కోట్ల నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధుల రూ.1.29 కోట్లు ఘన వ్యర్థాల నిర్వహణకు, రూ.1.29 కోట్లు %-% తాగునీటి సరఫరా మెరుగుదలకు, రూ.1.72 కోట్లు మునిసిపాలిటీ సాధారణ అభివృద్ధి పనులకు కేటాయించబడ్డాయి. ప్రజలకు మౌలిక వసతుల కల్పన, శు భ్రత, ఆరోగ్య భద్రత పరంగా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా మంత్రి శ్రద్ధ వహిస్తున్న విషయం ప్రత్యేకంగా పేర్కొనదగ్గది. ఈ నిధుల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ముఖ్య లక్ష్యం. ఈ సందర్భంలో ధర్మవరం ప్రజలు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపుతున్నారు.

# నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలి.

## డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి




అనంతపురర్, : వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలనిడిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి తెలిపారు. గురువారం ఉదయంఅనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ వివేకానంద యోగా సెంటర్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా డిఎం అండ్ హెచ్ ఓ డా. ఈ బి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు.ఇందులో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 వరకు నెలరోజుల పాటు క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనేవారందరు యోగయాప్ లో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురువు వై.ఆంజనేయులు ఆసనాల ప్రాముఖ్యత వివరిస్తూ యోగ ఆసనాలు వేయించారు. వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజీ సెంటర్ లో ప్రతిరోజు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నట్లు వై. ఆంజనేయులు తెలిపారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఐపిఆర్ఓ పి .గురుస్వామి శెట్టి, ఆయుష్ జిల్లా అధికారి డా. రామ్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి శైలజ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పద్మ శ్రీ,, మెడికల్ సిబ్బంది, యోగ గురువులు దివాకర్, డా. శ్రీనివాసులు , వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజ్ సెంటర్ యోగ సాధకులు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అనంతపురం రూరల్ పరిధిలోని సోములదొడ్డి వద్దనున్న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమజ్జయంతి మరియు 22వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రుద్రాభిషేకం, హనుమద్ హెూమం, తదితర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముందుగా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. హెూమాలను బెల్డోనా వేణుగోపాల శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ప్రమోద్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు చెరుకు వేణుగోపాల్, బి.రమణ, మురళి, ప్రసాద్, శ్రీధర్, కుమార్, ఆలయ పూజారి అనిల్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన హనుమాన్ శోభాయాత్ర.

-బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.

-శ్రీరామునికి నమ్మిన బంటు గా... ధైర్యసహసాలకు పెట్టిన పేరు హనుమాన్.

-విశ్వహిందూ పరిషత్.



ధర్మవరం రూరల్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర, భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, విశ్వహిందూ పరిషత్ పులిచర్ల వేణుగోపాల్, నరసింహారెడ్డి, శరత్ బాబు, అన్నం అరవింద్, బిజెపి పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మురళీమోహన్ రెడ్డి లతోపాటు విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో పాటు ప్రత్యేకమైన వాహనంలో హనుమాన్ శోభాయాత్రను కూడా నిర్వహించారు. వందలాదిమంది ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శోభాయాత్ర, భారీ బైక్ ర్యాలీ ఎర్రగుంట ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి ప్రారంభమై శివానగర్లోని శివాలయం వరకు కొనసాగింది. ఈ శోభాయాత్ర హిందువుల ఐక్యత కు తోడ్పడింది. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ..... హిందువుల ముఖ్యమైన పండుగ హనుమాన్ జయంతి అని, శ్రీరామునికి నమ్మినబట్టుగా ఉంటూ, మంచి ఆదర్శ పురుషుడైనాడని తెలిపారు. ధైర్య సాహసాలకు హనుమాన్ పెట్టిన పేరు అని తెలిపారు. హనుమాన్ ని పూజించిన వారు సకల సుఖశాంతులతో ఉంటారని తెలిపారు.

# ఆమరణ నిరాహార దీక్ష భగ్నం.... షర్మిల అరెస్ట్.

-ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి చేపట్టిన ఉక్కు దీక్షను భగ్నం చేయటం అప్రజాస్వామిక చర్య.

-షర్మిల రెడ్డినీ అక్రమంగ అరెస్ట్ చేయటం రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం.

-పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అక్రమ అరెస్టు అప్రజాస్వామ్యం

-నరేష్ యనమల ధర్మవరం నియోజకవర్గ సమన్వయకర్త.



ధర్మవరం రూరల్ : స్టీల్ ప్లాంట్లో పనిచేస్తున్న 2 వేల మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ని అక్రమంగా అర్ధరాత్రి అరెస్ట్ చేయటం కూటమి ప్రభుత్వం తమ చేతకానితనమని ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నరేష్ యనమల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రపంచ ఉక్కుమహిళా శ్రేమతి ఇందిరాగాంధీ సహకారం తో స్థాపించబడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ని కార్పొరేట్ రాబందులకి కారు చౌకగా కట్టబెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటిల ప్రయత్నాలని ఎండగడుతూ, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదిస్తూ, ప్లాంట్ లో పని చేసినటువంటి వేల మంది నిరుద్యోగులను అన్యాయంగా తొలగుస్తున్నా , కూటమి ప్రభుత్వం. వెన్నులో వణుకు పుట్టేవిదంగా తొలగించిన 2 వేళా మంది కార్మికులని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గడువిచ్చి, ఆ గడువు ముగిసినప్పటికి వారి పట్లు నిర్లక్ష్యంగా వ్యవాహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష ని భగ్నం చేస్తు పిసిసి అధ్యక్షులు షర్మిల ని అక్రమంగా అరెస్ట్ చేయటాని యవాత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముక్తకంఠం తో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. నిజంగా ఈ కూటమి ప్రభుత్వం కి రాష్ట్ర ప్రయోజనాల పట్ల చిత్తశుద్ధి ఉంటే విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మకాన్ని ఆపాలని, బేషరతుగా తొలగించి న 2 వేళా మంది కార్మికుల ని విధుల్లోకి తీసుకోవాలని హితువు పలికారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# ఉర్సాకు రూపాయికే భూమి కేటాయిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న సోమిరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇవాళ మీడియా ముందుకు వచ్చి చేసిన ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో స్పందించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జగన్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ఉర్సా సంస్థకు రూపాయికే భూములు కేటాయించామని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, లేదంటే అబద్ధాలు ప్రచారం చేస్తున్న జగన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, వైసీపీ మనుగడ కోసమే జగన్ మీడియా ముందుకు వచ్చారని టీడీపీ నేత నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమని, రాష్ట్ర అభివృద్ధిపై ఆయన చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. "మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ నివేదిక ప్రకారం ఏపీ 8.21% వృద్ధి రేటుతో దేశంలో రెండో స్థానంలో ఉంది. 9.69% వృద్ధి రేటుతో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది. ఇది కేవలం 11 నెలల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయం. కానీ, జగన్ రెడ్డి మాత్రం గ్రోత్ రేటు ఘోరంగా పడిపోయిందని పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు" అని సోమిరెడ్డి పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, మద్యపాన నిషేధం పేరుతో కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీశారని, మద్యాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులకు నేడు కూటమి ప్రభుత్వం వడ్డీలు కడుతోందని ఆరోపించారు. విశాఖ ఐటీ పార్క్‌లో ఉర్సా సంస్థకు 3.5 ఎకరాలు ఎకరా కోటి రూపాయల చొప్పున, మరోచోట 56.30 ఎకరాలు రూ. 50 లక్షల చొప్పున కేటాయించామని సోమిరెడ్డి తెలిపారు. "ఇడ్లీ వడ రేటుకు ఉర్సాకు భూములు ఇచ్చామని జగన్ కారుకూతలు కూస్తున్నారు. అలా ఇస్తే నేను సర్వేపల్లి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. అది నిజం కాకపోతే, యలహంక నుంచి వచ్చి పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రెడ్డి

# మా విజయాలు మీరిచ్చినవే.. కార్యకర్తల్ని మరువం

జిల్లా మహానాడులో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

సీఎం చంద్రబాబు చెప్పేదే చేస్తారు.. చేసేదే చెప్తారు

11నెలల్లో 7లక్షల కోట్ల పెట్టుబడి.. 10లక్షల ఉద్యోగాలకు రూపకల్పన

నగరాభివృద్ధికి సహకరించాలని మంత్రి పయ్యావులను కోరిన దగ్గుపాటి



అనంతపురం అర్బన్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 ఎమ్మెల్యే స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయానికి ప్రధాన కారణం కార్యకర్తలేనని వారిని ఎప్పటికీ మరులేమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా మహానాడు కార్యక్రమంలో ఆయన సహచర ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో పార్టీ అధినేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారని అప్పుడు టీడీపీ పనైపోయిందని ప్రచారం చేశారన్నారు. కానీ ఎన్టీఆర్ స్థాపించిన ఆ పార్టీని ఎవరూ కదిలించలేరని కార్యకర్తలంతా ఎంతో కసిగా పని చేయడం వలన 164స్థానాల్లో విజయం దక్కిందన్నారు. ఈ విజయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ఏదైతే చేయగలుగుతారో అదే చెప్తారని చెప్పింది కచ్చితంగా చేసి తీరుతారని దగ్గుపాటి అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలతో కీలకమైన హామలు నెరవేర్చారన్నారు. మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. వచ్చే నెల నుంచి అన్నదాత సుఖీభవ, అమ్మకు వందనం కింద రైతులకు, విద్యార్థులకు సాయం అందుతుందన్నారు. ఆగష్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా అమలవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ వలన 11నెలల్లో 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చి 10లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికలు చేశారన్నారు. అప్పట్లో కియా సంస్థను తీసుకుని రావడం వలన 30వేల మంది యువతకు ఉద్యోగాలు దక్కాయన్నారు. జిల్లాలో





ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారని.. ఆయన సహకారం జిల్లా అభివృద్ధి జరుగుతోందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి గతం కంటే రెట్టింపు స్థాయిలో నీరు తీసుకునేలా చేస్తున్నారన్నారు. అలాగే పేరూరు, బీటీపీ ప్రాజెక్టులకు కూడా నీరందించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కూడేరులో ఎయిర్ పోర్టుకు భూసేకరణ కూడా జరుగుతోందన్నారు. అనంతపురం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు వచ్చేలా చూడాలని మహానాడు వేదికగా మంత్రి పయ్యావులను కోరారు. త్వరలోనే డంపింగ్ యార్డులో చెత్త క్లియర్ చేసి..దానిని మరొక చోటుకు మారుస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలులో లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురంలోని సాయినగర్ లో ఉన్న 134వ చౌక ధాన్యపు డిపోని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అనంతపురర్, : జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా కూడా లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని సాయినగర్ 2వ క్రాస్ లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీరో క్రాస్, 1వ క్రాస్, 2వ క్రాస్ లో ఉన్న కార్డుదారుల ఇల్లు వద్దకు వెళ్లి పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా షేక్ అర్షియ, అరుణమ్మ, తదితర లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి బియ్యం తీసుకున్నారా, పంచదార తీసుకున్నారా, యూపీఐ పేమెంట్ తీసుకుంటారా, బియ్యం నాణ్యతగా ఉన్నాయా, డబ్బు ఏమైనా ఇచ్చారా, మీ డీలర్ ఎవరు, వారి పేరు ఏంటి, ఏ సమయానికి ఎండియు ఆపరేటర్లు వస్తారు, ఎప్పటినుంచి ఎప్పటి వరకు అందుబాటులో ఉంటారు, ప్రభుత్వ నుంచి వచ్చే బియ్యం, పంచదార, గోధుమపిండి నాణ్యతగా ఉన్నాయా, బియ్యంతో అన్నం వండుతారా, డీలర్ పట్ల ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా, తదితర వివరాలను వారి నుంచి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాయినగర్ 2వ క్రాస్ లో ఉన్న 134వ చౌకధాన్యపు డిపోని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆర్టిజిఎస్ ద్వారా తీసుకునే ఫీడ్ బ్యాక్ లో అనంతపురం అర్బన్ మండలంలో ఎక్కువ మంది కార్డుదారులు బియ్యం యొక్క నాణ్యత బాలేదని చెప్పడం వల్ల దానిని అనలైజ్ చేసి ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్లు అందరూ కూడా ఎఫ్పి షాప్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ల పనితీరు, వారిపైన ఉన్న ఫీడ్బ్యాక్ బట్టి ర్యాండంగా ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కార్డుదారులు ముగ్గురి ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడడం జరిగిందని, ఈ డిపో పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తెలియలేదని, అయితే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాల అమలులో లోపదోషాలు ఉండకూడదనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రాథమిక డేటా ప్రకారం అనంతపురం రూరల్, గుంతకల్లు మండలాల్లో బియ్యం తక్కువ ఇస్తున్నారని ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని, ఆ రెండు మండలాలపై దృష్టి పెడతామన్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. కొంతమంది ఎండియు ఆపరేటర్లు, దీపం పథకం కింద ఉన్న డెలివరీ బాయ్స్ ప్రవర్తనను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని, వృత్తిపరమైన ప్రవర్తన ఎలా ఉండాలి, ప్రభుత్వ నుంచి ఉన్న అంచనాలు ఏమిటి అనేది వారికి తెలియజేస్తామన్నారు. తర్వాత కూడా వారి పనితీరు బాలేకపోతే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అమలుకు సంబంధించి ర్యాండంగా తనిఖీలు ఉంటాయని, పథకాల అమలు బాగుండాలనేదే తమ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యలు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలి.

-జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష.

-సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి పథకం కింద జిల్లాలో 75 వేల రూఫ్ టాప్ యూనిట్ల ఏర్పాటు.

-కిసాన్ డ్రోన్ల వల్ల రైతులకు, డ్రోన్ యజమానుల ప్రయోజనాలపై క్షేత్ర పరిశీలన.

-జిల్లాలో పాఠశాలల పున: వ్యవస్థీకరణ, నైపుణ్యాల శిక్షణ, ఉద్యోగ మేల, యువతకు ఉపాధి అవకాశాలు.

-వరదల వల్ల ఏలేరు కు పడిన గండ్లను వెంటనే పూడ్చాలి, సామర్లకోట బైపాస్ రోడ్డు, ఏబీవీ రోడ్ల విస్తరణ పనులు సత్వరం పూర్తి చేయాలి. -చిన్న రాజప్ప.

-పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న హాస్టల్ సమస్యను పరిష్కరించాలి. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

-సమావేశంలో పాల్గొన్న మంత్రులు...

ఎమ్మెల్యేలు... జిల్లా కలెక్టర్లు... అధికారులు.



కాకినాడ : గత సంవత్సరం వరదల కారణంగా ఏలేరు వ్యవస్థలోని కాల్వలకు పడిన గండ్లు అన్నిటినీ వర్షాకాలం ప్రారంభానికి మందే పూడ్చి ఖరీఫ్ పంటలకు నీటి సరఫరా, ముంపు సమస్యలు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్, పట్టనాభివృద్ధి శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో కాకినాడ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీలతో కలిసి జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేసారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కడపటి డిఆర్సీ సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు. కమిటీ సూచించిన అంశాలలో 75 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల కనుగుణంగా జిల్లాలో పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి పథకం క్రింద జిల్లాలో 75 వేల రూఫ్ టాప్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా చేపట్టి ఇందులో 52 వేల యూనిట్లను ఎస్సి, ఎస్టీ లబ్దిదారులకు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అలాగే కిసాన్ డ్రోన్ ల వల్ల రైతులకు, డ్రోన్ యజమానికి చేకూరే ఆర్థిక ప్రయోజనాలపై క్షేత్ర పరిశీలన చేసామని, డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు ఖర్చులు, సమయం ఆదా అవుతుండగా, డ్రోన్ నిర్వాహకుడికి ఏడాదికి దాదాపు 6.33 లక్షలు ఆదాయం చేకూరుతోందని అధ్యయనంలో నిర్ధారణ అయిందని, వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ, నైపుణ్యాల శిక్షణ, ఉద్యోగ మేళాల నిర్వహణ ద్వారా జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాల కల్పన కు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో పట్టన, గ్రామీణ ఆవాసాల్లో వేసవి త్రాగునీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలను కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వివిరించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చర్చలో పాల్గొంటూ గతేడాది వరదల వల్ల ఏలేరు వ్యవస్థలో పడిన గండ్లను వెంటనే పూడ్పించాలని, సామర్లకోట బైపాస్ రోడ్డు, ఏడిబి రోడ్డు విస్తరణ పనులను సత్వరం పూర్తి చేయాలని కోరారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ...... అక్వా చెరువుల వర్థ్యజలాల వల్ల పంట పొలలాకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని కోరారు. అ పిఠాపురం నియోజకవర్గం నుండి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ మిల్లర్లు కుమ్మకై తక్కువ ధర చెల్లిస్తున్నందున నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని కోరగా, అకాల వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడుకునేందుకు మరింత ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు రైతులకు పంపిణీ చేయాలని జనసేన నియోజక వర్గ ఇన్ఛార్జి మర్రెడ్డి శీనివాస్ కోరారు. అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటొన్న హాస్టల్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశీ కోరారు. జయలక్ష్మి మాక్ సొసైటీ, కిర్లంపూడి, ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో జరిగిన అక్రమాలపై సత్వర చర్యలు చేపట్టి నష్టపోయిన ముదుపరులను, రైతులను ఆదుకోవాలని ప్రజాప్రతినిధులందరూ కోరారు. సమావేశంలో కమిటీ అధ్యక్షులు ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ సభ్యులు చర్చించిన అంశాలపై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏలేరు సాగునీటి వ్యవస్థలోని కాలువలకు గతేడాది వరదల సమయంలో పడిన గండ్లన్నిటినీ ఖరీఫ్ సాగు మొదలైయ్యేలోపు పూడ్చాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పియం సూర్యఘర్ పథకం క్రింద టిడ్కో గృహాలలపైన కూడా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను కోరారు. పటిష్టమైన వేసవి కార్యాచరణతో బోర్ల రిపోర్లు, నీటి రవాణా వంటి చర్యలతో ఏ ఆవాసంలో త్రాగునీటి ఎద్దడి కలుగకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర లభించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, రైతులకు మరిన్ని టార్పాలిన్లు సబ్సిడిపై సరఫరా చేసేలా ప్రభుత్వాన్ని కోరతామన్నారు. గత, ప్రస్తుత సమావేశాలలో చర్చించిన అంశాలన్నిటిపై సత్వర చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి డిఆర్సీ సమావేశంలో చర్చించిన అంశాలను వారికి వివరించారు. అలాగే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని, జూన్ నెలలో తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 20 వేలు పెట్టుబడి సహాయం పథకాలను అమలు చేయనుందని తెలియజేశారు. గత ప్రభుత్వం మోపిన లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూనే ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో జాయంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఎఫ్ఓ రవీంద్రనాధరెడ్డి, డిఆర్ఓ జె.వెంకట్రావు, పాడా పిడి ఎ.చైత్రవర్షణి, వ్యవసాయ శాఖ జేడి విజయకుమార్, ట్రాన్స్కో ఎస్ఈ ప్రసాద్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో మరో నయా ఈవీ స్కూటర్ హల్‌చల్ రూ.42 వేలకే మీ సొంతం



ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా ప్రజలు రోజువారీ పనులకు వెళ్లడానికి ఈవీ స్కూటర్లను వాడేందుకు ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఉపయోగించుకునే విధంగా కొన్ని కంపెనీలు తక్కువ ధరకే అధునాతన ఈవీలను మార్కెట్‌లో లాంచ్ చేస్తున్నాయి. ఒడిస్సే కంపెనీ కూడా తాజాగా హైఫై పేరుతో మరో ఈవీ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భారతదేశంలో ప్రముఖ ఈవీ స్కూటర్ తయారీదారు అయిన ఒడిస్సే మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ హైఫై పేరుతో కేవలం రూ.42 వేలకే ఓ కొత్త ఈవీ స్కూటర్‌ను లాంచ్ చేసింది. ముంబైకి చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ అయిన ఒడెస్సే మే 10 నుంచి తమ డీలర్ల వద్ద ఈ స్కూటర్ కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. అలాగే ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. హైఫై స్కూటర్ లాంచ్‌పై ఒడిస్సే ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు నెమిన్ వోరా మాట్లాడుతూ తక్కువ వేగంతో వెళ్లే హైఫై స్కూటర్ పట్టణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకుని లాంచ్ చేశామని స్పష్టం చేశారు. ఒడిస్సే హైఫై స్కూటర్ రెండు బ్యాటరీ ఎంపికలతో లాంచ్ చేశారు. 48 వాట్స్, 60 వాట్స్ బ్యాటరీ ఎంపికలతో ఈ స్కూటర్ కొనుగోలు చేయవచ్చు. ఒడిస్సే హైఫై స్కూటర్ 250 వాట్స్ ఎలక్ట్రిక్ మోటారు ద్వారా శక్తిని పొందితుంది. ఈ స్కూటర్ కేవలం గంటకు 25 కిలో మీటర్ల గరిష్ట వేగంతో మాత్రమే వెళ్తుంది. ముఖ్యంగా పట్టణ ప్రయాణికులకు అనువుగా ఈ స్కూటర్ ఉంటుంది. ఈ స్కూటర్ అధునాతన లిథియం అయాన్, గ్రాఫేన్ బ్యాటరీ సాంకేతికతతో ఆకట్టుకుంటుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 70 నుంచి 89 కిలోమీటర్ల మైలేజీను అందిస్తుంది. ఈ స్కూటర్‌ను ఫుల్ చార్జ్ చేయడానికి 4 నుంచి 8 గంటల సమయం పడుతుంది. ఈ స్కూటర్ తేలికైన, కాంపాక్ట్ నిర్మాణంతో రావడం వల్ల ట్రాఫిక్‌లో కూడా సులభంగా వెళ్లిపోవచ్చు. ఒడిస్సే ఈవీ స్కూటర్‌లో క్రూయిజ్ కంట్రోల్, ఎల్ఈడీ డిజిటల్ మీటర్, రోజువారీ అవసరాలను అనుగుణంగా విశాలమైన బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఈ స్కూటర్ ఐదు విభిన్న కలర్ వేరియంట్లలో లభిస్తుంది. రాయల్ మాట్టే బ్లూ, సిరామిక్ సిల్వర్, అరోరా మాట్టే బ్లాక్, ఫ్లేర్ రెడ్, జాడే గ్రీన్ రంగుల్లో ఈ స్కూటర్‌ను కొనుగోలు చేయవచ్చు. ఈ స్కూటర్ వీల్‌బేస్ 1325 మిమీ, గ్రౌండ్ క్లియరెన్స్ 215 మిమీగా ఉంది. ఈ స్కూటర్ బరువు కేవలం 88 కిలోలు (కర్బ్) మాత్రమే. సస్పెన్షన్ విధుల కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, వెనుక మోనో-షాక్ అబ్జార్బర్‌తో ఆకట్టుకుంటుంది

## ఆ పోస్టును అస్సలు నమ్మవద్దు తేల్చి చెప్పిన అధికారులు




టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీటఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్ లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీటఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీటఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## ప్రయాణికులకు అలర్ట్ దేశవ్యాప్తంగా పలు ఎయిర్ పోర్టులు మూసివేత విమానాలు రద్దు




ఆపరేషన్ సిందూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..పహల్‌గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## పసిడి ప్రియులకు షాక్ మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు లేటెస్ట్‌గా తులం ఎంత ఉందంటే



బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,11,100

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,11,100

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,100

ముంబైలో రూ.99,100

బెంగళూరులో రూ.99,100

చెన్నైలో రూ.1,11,100 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## రైతులకు కేంద్రం శుభవార్త వచ్చే నెలలోనే పీఎం కిసాన్ సొమ్ము జమ



భారతదేశంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ స్కీమ్‌ను అమలు చేస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో మూడు విడతలుగా కింద రూ.6 వేలను జమ చేస్తుంది. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ 20 వాయిదాపై కేంద్రం రైతులకు శుభవార్త చెప్పింది. వచ్చే నెలలో పీఎం కిసాన్ 20 విడతను జమ చేస్తామని స్పష్టం చేసింది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతు ఇస్తుంది. అలాంటి పథకం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. దీని కింద కేంద్రం మూడు విడతలుగా డీబీటీ ద్వారా అర్హత కలిగిన రైతులకు సంవత్సరానికి రూ. 6,000 అందిస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం నాలుగు నెలల విరామంతో 19 వాయిదాలను విడుదల చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో 19వ విడతను విడుదల చేశారు. దీంతో 2.4 కోట్ల మంది మహిళా రైతులు సహా 9.8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. 18వ విడత అక్టోబర్ 2024లో విడుదలైంది మరియు 17వ విడత జూన్ 2024లో చెల్లించారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద అర్హత కలిగిన రైతులకు ప్రతి నాలుగు నెలలకు రూ. 2,000 చొప్పున సంవత్సరానికి రూ. 6,000 చొప్పున అందిస్తారు. ఈ డబ్బును ప్రతి సంవత్సరం మూడు విడతలుగా అందిస్తారు. ఏప్రిల్-జూలై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి నెలల్లో ఈ నిధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. ఈ పథకాన్ని 2019 తాత్కాలిక బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. పీఎం కిసాన్ చివరి 19వ విడత ఫిబ్రవరిలో విడుదల చేసినందున తదుపరి విడత (20వ విడత) పీఎం కిసాన్ పథకం జూన్ 2025లో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రధానమంత్రి మోదీ దీనిని విడుదల చేస్తారు. అయితే కచ్చితమైన తేదీ, స్థలం ఇంకా ప్రకటించలేదు. కాబట్టి రైతులు అర్హతను తనిఖీ చేయడం, కేవైసీ పూర్తి చేయడం, లబ్ధిదారుల స్థితిని తనిఖీ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?**

పీఎం కిసాన్ స్టేటస్ తనిఖీ ఇలా

పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి

ఆ పేజీ కుడి వైపున ఉన్న 'మీ స్థితిని తెలుసుకోండి' ట్యాబ్‌పై క్లిక్ చేయ్యాలి.

ఫ్టిన్ నంబర్‌ను నమోదు చేసి, కాప్చా కోడ్‌ను పూరించి, 'డేటా పొందండి' ఎంపికను ఎంచుకోవాలి.

మీ బెనిఫీషరీ స్టేటస్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.

## ఊపిరితిత్తుల వ్యాధులకు పతంజలి పరిష్కారం ఈ ఔషధం సర్వరోగ నివారిణి




పతంజలి శాస్త్రవేత్తలు చేసిన తాజా పరిశోధనలో, మైక్రోప్లాస్టిక్స్ వల్ల కలిగే ఊపిరితిత్తుల సమస్యలకు ఆయుర్వేద ఔషధం బ్రోంకోడిల్ ప్రభావవంతంగా ఉందని తేలింది. ఎలుకలపై నిర్వహించిన ఈ అధ్యయనం, బ్రోంకోడిల్ సైటోకిన్ విడుదలను తగ్గించి, ఊపిరితిత్తుల వాపును నివారిస్తుందని నిరూపించింది. ఈ పరిశోధన బయోమెడిసిన్ అండ్ ఫార్మకోథెరపీ జర్నల్ లో ప్రచురితమైంది. నేడు ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతోంది. మైక్రోప్లాస్టిక్స్ అని పిలువబడే ఈ చిన్న ప్లాస్టిక్ కణాలు ఇప్పుడు గాలి, నీరు, ఆహారంలో కనిపిస్తాయి. మనం వీటిని ప్రతిరోజూ తెలియకుండానే తింటున్నాము. ఈ కణాలు మానవ శరీరంలోకి, ముఖ్యంగా ఊపిరితిత్తులలోకి ప్రవేశించినప్పుడు, ఈ కణాలు వాపు, చికాకు, కణ సంబంధమైన నష్టం వంటి సమస్యలను కలిగిస్తాయి. ఇది ఊపిరితిత్తుల వాపు, ఎయిర్‌వే హైపర్-రెస్పాన్సివ్‌నెస్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది.

**పతంజలి పరిశోధన చేసింది**

పతంజలి శాస్త్రవేత్తలు ఎలుకలపై నిర్వహించిన తాజా పరిశోధనలో మైక్రోప్లాస్టిక్‌ల వల్ల కలిగే ఊపిరితిత్తుల పనితీరు క్షీణతను ఆయుర్వేద ఔషధం బ్రోంకోడిల్ ద్వారా చాలా వరకు నివారించవచ్చని నిర్ధారించారు. ఈ సంచలనాత్మక అధ్యయనం బ్రోంకో చికిత్స సైటోకిన్ విడుదల. ఎయిర్‌వే హైపర్-రెస్పాన్సివ్‌నెస్ వంటి మైక్రోప్లాస్టిక్-ప్రేరిత ఊపిరితిత్తుల వాపు గుర్తులను తగ్గించిందని నిర్ధారించింది. ఈ పరిశోధన ప్రపంచ ప్రఖ్యాత ఎల్సెవియర్ పబ్లికేషన్ ప్రచురించిన అంతర్జాతీయ పరిశోధన జర్నల్ బయోమెడిసిన్ అండ్ ఫార్మకోథెరపీలో ప్రచురించబడింది. ఈ సందర్భంగా ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆయుర్వేదాన్ని శాస్త్రీయంగా నిరూపించడం, ప్రపంచంలోని ప్రస్తుత ఆరోగ్య సంబంధిత సమస్యలకు పరిష్కారాలను అందించడం పతంజలి లక్ష్యమని అన్నారు. పర్యావరణ కారకాల వల్ల కలిగే వ్యాధులకు శాశ్వత జ్ఞానం, లక్ష్య పరిశోధన, ఆధార ఆధారిత వైద్యం ద్వారా పరిష్కారాలను కనుగొనడం సాధ్యమని ఈ పరిశోధన రుజువు చేస్తుంది. ఈ సందర్భంగా పతంజలి పరిశోధనా సంస్థ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ అనురాగ్ వర్ష్నే మాట్లాడుతూ, శాశ్వత జ్ఞానం, ఆధునిక శాస్త్రాల ఈ అద్భుతమైన సంగమం మొత్తం ప్రపంచాన్ని ఆరోగ్యవంతంగా మార్చే అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు. ఆయుర్వేదానికి సంబంధించిన ఈ పురాతన జ్ఞానాన్ని శాస్త్రీయ ఆధారాలతో అందించడమే మా ప్రయత్నం

## ధోనీలా ఆలోచిస్తే విజయం మీదే పెట్టుబడి సమయంలో వీటిని మరువొద్దు



మహేంద్ర సింగ్ ధోనీ.. ఈ పేరు తెలియని వారు మన దేశంలో ఎవ్వరూ ఉండదు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ను అభిమానించే వారందరికీ కూడా ధోనీ పేరు సుపరిచితమే. ఇండియన్ క్రికెట్ లో ఆయనకు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది. లెజెండరీ క్రికెటర్లు కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ తర్వాత ఆటను శాసించిన నాయకుడు ధోనీ. ఆటలో సమయానికి అనుగుణంగా ఎత్తులు వేయడం, ప్రత్యర్థి బ్యాటర్లను తడబడేలా చేసి అవుట్ చేయడం, వికెట్ల వెనకాల మెరుపు వేగంతో స్టంపింగ్ చేయడం ధోనీకే సాధ్యం. క్రికెట్ తో పాటు వ్యాపార రంగంలోనూ ధోనీ విజయకేతనం ఎగురవేశాడు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పెట్టుబడుల గురించి ఆయన ఎన్నో విలువైన విషయాలు వెల్లడించారు. మహేంద్ర సింగ్ ధోనీ చెప్పిన విషయాల్లోకి వెళితే.. పెట్టుబడి దారులు లాభం కోసం తొందరపడకూడదు. స్థిరమైన పెట్టుబడి మార్గాలను ఎంచుకోవాలి. తక్కువ రిస్కు ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటే కాలక్రమేణా మంచి రాబడిని ఇచ్చే అవకాశం ఉంటుంది. త్వరిత లాభాల కోసం ప్రమాదకరమైన వాటిలో డబ్బులను జమ చేయవద్దు. ముఖ్యంగా మార్కెట్ పరిస్థితులను బట్టి అవసరమైన మార్పులు చేసుకుంటూ వెళ్లాలి. త్వరగా అధిక లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరమని ధోనీ చెప్పాడు. ఆయన ఉద్దేశంలో సరైన మార్గాల్లో పెట్టుబడి పెడితే మీ డబ్బు ఎక్కడికీ పోదు. పైగా మీకు మంచి ఫలితాలను అందిస్తుంది. మీ లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు ఎంపిక చేసుకోవడం, వాటిని నిర్వహించడం చాలా ముఖ్యం. ప్రతి దానికి అనుకూల, ప్రతికూల పరిస్థితులు ఉంటాయి. ఎక్కువ రాబడిని, బహుమతులను కోరుకుంటే ప్రమాదం కూడా ఎక్కువగానే ఉంటుంది. క్రికెట్ తో పాటు వ్యాపారంలోనూ మహేంద్ర సింగ్ ధోనీ తనదైన ముద్ర వేశాడు. వ్యాపారంలో వివిధ రంగాలకు తన పెట్టుబడులను విస్తరించాడు. టెక్నాలజీ, మొబిలిటీ, ఫిన్ టెక్, వెల్నెస్, సస్టైనబిలిటీ వంటి రంగాల్లో ఇన్వెస్ట్ చేశాడు. అలాగే వివిధ స్టార్టప్ లకు కూడా మద్దతుగా నిలిచాడు. గరుడ ఏరోస్పేస్, ఈమోటోరాడ్, టాగ్జ రహూ, ఖటాబుక్ వంటి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాడు

## మళ్లీ సీన్ రివర్స్ బంగారం ధరల్లో ఊహించని మార్పు తులం ఎంతంటే



బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి ఇది లాభదాయకం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. కానీ, ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్, వచ్చే పండుగల నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి మాత్రం ఇది ఒక రకంగా చెప్పాలంటే షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు అంటున్నారు. మరోవైపు భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం ప్రారంభం అయింది. మే 7వ తేదీ బుధవారం బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.9,847లకు చేరుకుంది. అదే క్రమంలోనే 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. రూ.9,026లు పలుకుతోంది. ఇక,18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రు.7,385లకు అమ్ముడవుతోంది.

**పలు నగరాల్లో బంగారం ధరలు..**

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.

మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు..బొడ్డు చుట్టూ

అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470 వద్దకు చేరింది.

ఇక ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,410కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,620 వద్ద కొనసాగుతుంది.


కోల్ కత్తాలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470కు చేరింది.

బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.

**వెండి ధరలు పరిశీలించినట్టయితే**

ఇకపోతే, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశీయ మార్కెట్లో వెండి ధర గ్రాముకు రూ.107.80 లు కాగా, కిలో వెండి ధర రూ.1,07,800.

## ప్లేట్‌లో రోటీ లేదు అణు బాంబు వేస్తామని బెదిరిస్తున్నారు పాక్‌లో కిలో పిండి ధర ఎంత



పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. పాకిస్తాన్‌పై చర్య తీసుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివిధ దళాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. ఆ తర్వాత భారత సైన్యం యుద్ధానికి సన్నాహాలు ప్రారంభించింది. ఈ సన్నాహాలలో భాగంగా, యుద్ధం జరిగితే తమను తాము రక్షించుకోవడానికి, మే 7వ తేదీన దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతీకార చర్యకు భారత సైన్యం సిద్ధమవుతున్న తీరు చూసి, పాకిస్తాన్ నాయకులు, సైన్యం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అక్కడి స్థానిక ప్రజలకు వారి ప్రభుత్వంపై నమ్మకమే పోయింది. అయినప్పటికీ పాకిస్తాన్ నుండి పదే పదే అణు దాడి బెదిరింపులు వస్తున్నాయి. ఈ బెదిరింపు వెనుక చాలా కారణాలు ఉన్నాయి, ప్రధాన కారణాలలో ఒకటి పాకిస్తాన్‌కు వెళ్లే సింధు నది నీటిని భారత్ నిలిపివేసింది. రెండవ కారణం పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి యుద్ధం చేయడానికి సరిపోకపోవడం. పాకిస్తాన్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అక్కడ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతోంది. భారతదేశంలో గోధుమ పిండి ధర సాధారణంగా రూ.40 నుండి ప్రారంభమై రూ.60-65 వరకు ఉంటుంది. దీనికి విరుద్ధంగా, పాకిస్తాన్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గోధుమ పిండి ధర ఆకాశాన్నంటుతోంది. పాకిస్తాన్ ఆన్‌లైన్ డెలివరీ కిరాణా యాప్‌లో శోధించినప్పుడు, భారతదేశానికి ఆనుకుని ఉన్న పాకిస్తాన్‌లోని లాహోర్ నగరంలో 5 కిలోల పిండి ధర రూ. 615. అంటే కిలో గోధుమ పిండి ధర అక్షరాల రూ.123. పహల్గామ్ దాడి తర్వాత, 1960లో సంతకం చేసిన సింధు జల ఒప్పందాన్ని భారతదేశం రద్దు చేసింది. దీని కారణంగా పాకిస్తాన్‌కు వెళ్లే నీటిని భారతదేశం నిలిపివేసింది. పాకిస్తాన్ వ్యవసాయంలో 80 శాతం సింధు నది నీటితోనే సాగు చేయడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, ఈ నీరు ఎక్కువ కాలం నిలిచి ఉంటే, పాకిస్తాన్‌లో కరువు పరిస్థితి తలెత్తవచ్చు. పాకిస్తాన్‌లో ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..?
## జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొబ్బరినూనె..

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

### జొజొబా ఆయిల్..

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

### ఆముదం..

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

# క్షయను జయిద్దాం

క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్‌ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.


**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.
సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.
అవాంఛనీయంగా బరువు తగ్గడం.
ఆకలి మందగించడం.
ఆయాసం, నీరసించిపోవడం.
దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.

ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**




క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.

**డ్రగ్ రెసిస్టెంట్ కేసులకూ మందులు**

డ్రగ్ రెసిస్టెంట్ కేసులకు అంటే మందులు వాడిన తర్వాత, వివిధ కారణాల వల్ల రెండోసారి టీబీ బారినపడిన రోగులకు ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. గతంలో డ్రగ్ రెసిస్టెంట్ కేసుల్లో కేవలం 30 శాతం మాత్రమే ఫలితాలు ఉండేవి. ఇప్పుడు 60 నుంచి 65 శాతం వరకు ఫలితాలు కనిపిస్తున్నాయి.

# వంతారా ఎంతో వింతేరా..!

















చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ఔ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థ్రైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్.

# కలుపు మొక్కనెలా కలుపుకొని సాగడం?




'మన శత్రువులు వేర్వేరు రూపాలను తీసుకొని ఉండవచ్చు, కానీ మనం మారలేదు. మన పోరాటాలు మారలేదు. అదే డీఎంకే' అని కలైవానర్ అరంగంలో 2024, అక్టోబర్ 5న ఆ పార్టీ ఎంపీ తిరుచ్చి శివ రాసిన ఐదు పుస్తకాలను ఆవిష్కరించిన సందర్భంగా తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సందేశమిచ్చారు. ప్రఖ్యాత వర్ధమాన సినీ నటుడు, ప్రగతిశీల వాది అయిన ప్రకాష్‌రాజ్ కూడా పాల్గొన్న ఆ సమావేశంలోనే చరిత్రను మార్చడానికి, పుకార్లను వ్యాప్తి చేయడానికి, అసత్యాల ఆయువు పెంచడానికి రాజకీయ శత్రువులు నిరంతరం చేసే ప్రయత్నాలను ఓడించడానికి సత్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంచడమే పరిష్కారమని కూడా అన్నారు. నిజమే, సాంఘిక దురాచారాలు, ఆత్మగౌరవం, తమిళ అస్తిత్వం అంశాలపై ఎటువైపు నుంచి దాడి ఎదురైనా, ఏ శక్తులతో తలపడాల్సిన సందర్భం ఎదురైనా డీఎంకే నిర్మాతలైన అన్నాదురై నుంచి కరుణానిధి వరకు పెరియార్ మార్గాన్ని మదిలో ఉంచుకునే జనాన్ని నడిపించారు. జస్టిస్ పార్టీ, ద్రవిడార్ కళగం అనుభవాల నుంచి తమిళనాడు రాష్ట్ర రాజకీయ అస్తిత్వం కోసం ద్రవిడ మున్నేట్ర కళగం చాలా స్పష్టమైన కార్యాచరణనే సుదీర్ఘకాలం ఆచరణాత్మకంగా నమ్ముకున్నది. దానివల్లనే ఒక ప్రాంతీయ పార్టీ ఏడున్నర దశాబ్దాల పాటు క్రియాశీలకంగా మనుగడ సాగించడమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సంపాదించగలిగింది. అయితే తాజాగా స్టాలిన్ నేతృత్వంలో ఆ పార్టీ ప్రారంభించిన డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల నినాదంతో పాటు ఎన్నికల రాజకీయాల్లో తమిళ ఏజెండాను భావోద్వేగ అంశంగా నిలబెట్టి, రాజకీయ విరోధులను నిలువరించాలనే డీఎంకే సహజమైన ఎత్తుగడ కూడా ఇమిడి ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. అయితే ఆ పార్టీ ఎత్తుకున్న డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటాన్ని, త్రిభాషా విధానానికి నిరసనగా వినిపిస్తున్న వాదనను యూజీసీ ప్రతిపాదనల వెనుక రాష్ట్రాల హక్కుల హననం వైఖరిని తేటతెల్లం చేయడాన్ని సమాఖ్య విధానాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని విశ్వసించే వారెవరైనా సమర్థించి తీరవలిసిందే. అయితే, తమిళనాడు ప్రయోజనాలకు, ఆత్మ గౌరవానికి స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం బలమైన విరోధిగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని కూడా తాజాగా ప్రతిపాదిస్తున్న పోరాట జట్టులో కలుపుకొని సాగాలనే అంశంపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాకుండా ఉండలేవు. ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని అన్యాయమైన విధానాల నుంచి ఇండిపెండెంట్ ఇండియాలో సుదీర్ఘకాలం తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న దుఃఖపూరితమైన అనుభవాలకంటే ఎన్నో రెట్ల ఎక్కువ వేదనను తెలంగాణ రాష్ట్రం అనుభవించిందన్నది చరిత్ర చెప్తున్న సత్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్లు చెల్లనేరవని న్యాయస్థానాలు తప్పుపట్టడంపైనే పెరియార్ నిప్పుల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇప్పటికైనా మారిందా అంటే వెయ్యి జీవులను మింగిన రాబందు, మళ్లీ అవకాశం కోసం ఆవు మొహం పెట్టుకొని తిరుగుతున్న విధంగానే ఉన్నది. అందుకే మొన్నటికి మొన్న ఇండియా కూటమిలోనే ఉన్న ఢిల్లీ రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు పావులు కదిపి, బీజేపీ గెలుపునకు సహకరించింది. ఈ కుట్రను స్వయంగా రేవంత్ రెడ్డే బయటపెట్టాడు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కేజ్రీవాల్ పార్టీ ఓటమికి వ్యూహాలు పన్నిందే కాంగ్రెస్ పార్టీ అని బీరాలు పలికాడు. సిరా రాతలు ఆరకమునుపే దేశ రాజ్యాంగా న్ని బ్రాహ్మణ డాక్యుమెంట్‌గా వర్ణించి, ప్రత్యేక ద్రవిడనాడు దేశమే కావాలంటూ వేర్పాటు ఉద్యమాన్ని రగిలించాడు. దాంతో మొదటి ప్రధాని నెహ్రూ రాజీకి వొచ్చేలా, తొలి రాజ్యాంగ సవరణ జరిగేలా చేసి, స్వతంత్ర దేశంతో అడుగులు కలపడంలోనే హక్కుల పట్ల రాజీలేనితనాన్ని తమిళజాతి చూపించగలిగింది. అదే స్ఫూర్తితో 1949లో మొదలైన డీఎంకే, కాంగ్రెస్ పార్టీ అన్యాయమైన రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతూ, ఎట్టకేలకు 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారం హస్తగతం చేసుకున్న తొలి ప్రాంతీయ పార్టీగా చరిత్రలో నిలిచింది. ఇలా చాలా స్పష్టాతి స్పష్టంగా తొలి నాటనే తమ రాష్ట్ర ఆత్మగౌరవానికి రాజకీయ శత్రువు కాంగ్రెస్ పార్టీనే అనే కీలక అంశాన్ని సైద్ధాంతికంగా ద్రవిడియన్ భావజాలంలో మిళితం చేసి ప్రజలందరి హృదయాల్లో నాటగలిగింది. అయితే, 2014 నాటికే పూర్తిగా తమిళనాట కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా నిర్వీర్యం చేసి, డీఎంకే ఆశ్రిత సంస్థగా లొంగదీసుకోగలిగింది. అయితే డీఎంకే మూల సిద్ధాంతకర్తలైన పెరియార్, అన్నాదురై విశ్వసించిన ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, రాష్ట్రాల ఆత్మ గౌరవం తదితర మౌలికమైన రాజ్యాంగ అంశాల పట్ల అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఒక తీరున, విపక్షంలో ఉన్న రాష్ట్రాల్లో మరో తీరున అపరిచితుడు సినిమాలో వలె భిన్న మొహాలతో ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీని కూడా రాష్ట్రాల హక్కుల సాధన పోరులో కలుపుకొని సాగాలనుకోవడంపై ఏకాభిప్రాయానికి రావడం కష్టం. కాంగ్రెస్ అనే కలుపు మొక్కను కూటమిలో పెట్టుకొని రాష్ట్రాల హక్కుల ఉద్యమాన్ని ప్రాంతీయ రాజకీయశక్తులు కొనసాగించడం ఏమిటనే ఆందోళన వ్యక్తమౌతున్నది. రాజ్యాంగానికి తూట్లు పొడవడంలో, సమాఖ్య స్ఫూర్తికి కళంకం తేవడంలో, కాంగ్రెసేతర గవర్నమెంట్‌లను కూలదోయడంలో, అంతెందుకు బడుగు వర్గాలకు అవకాశాలను దూరం చేయడంలో హస్తం పార్టీ అతి పెద్ద పాపాలపుట్టనే కదా? నంబుద్రీపాద్ నుంచి ఎన్టీఆర్ దాకా దక్షిణ భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చివేసిందే కాంగ్రెస్ పార్టీ. డీలిమిటేషన్‌తో పాటు హిందీ భాష, యూజీసీ నిబంధనల వివాదంలో తొలి అడుగు వేసిందే కాంగ్రెస్ పార్టీ కేంద్ర సర్కార్లు. 1937లోనే నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే, మూడేండ్ల పాటు ఉధృతంగా వ్యతిరేక పోరాటం నడిచింది. దానివల్లనే హిందీ, ఇంగ్లీష్‌లను అధికార భాషలుగా గుర్తించారు. మళ్లీ 15 ఏండ్ల తర్వాత హిందీని ఇదే కాంగ్రెస్ పార్టీ సర్కార్ జాతీయ అధికార భాషగా ప్రకటించే ప్రయత్నం చేసింది. అయితే తమిళనాడు వ్యతిరేకతకు జడిసి 1963 అధికార భాషా చట్టంలో హిందీతో పాటు ఇంగ్లీష్ ను చేర్చారు. అలాగే, 2009, 2011లో రాష్ట్రాల విద్యాహక్కులు హరించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిం ది. పశ్చిమబెంగాల్, తమిళనాడు నిరసించడంవల్లనే వెనక్కి తగ్గారు. ఇలాంటి ధోరణిలో బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే. అంతెందుకు రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక ద్రవిడనాడు పోరాటం చేసిన తమిళనాడు రాష్ట్ర మేధావులు, నేతలకు.. ప్రత్యేక దేశం గా, అనంతరం ప్రత్యేక రాష్ట్రంగా వర్ధిల్లిన తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలా దాడి చేసి, ఐదున్నర దశాబ్దాలు ఎలా అడుగడుగునా వంచించిందో చరిత్ర సాక్షిగా తెలియకుండా ఉండదు. తమిళనాడు కంటే తెలంగాణ, డీఎంకే కంటే బీఆర్ఎస్ ఎన్నో రెట్లు ఎక్కువ నిర్బంధాన్ని, నష్టాన్ని, కష్టాలను కాంగ్రెస్, బీజేపీల వల్ల అనుభవించాయి. ఎంతో వైవిధ్యమైన ఉన్నతమైన చరిత్రనూ, త్యాగాలనూ తెలంగాణ ప్రజలు పండించారు. కానీ, తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ నుంచి మంత్రివర్గ విస్తరణ వరకు, ప్రతి పైసా ఖర్చుపెట్టడం కోసం 37 సార్లు ఢిల్లీ వెళ్లి, గాంధీల అనుమతి తీసుకునే పరిస్థి తి ఏర్పడింది. ఇది త్యాగాల తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు బలితీసుకోవడం కాదా? ఇలా ఇంకా మారని, మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రాంతీయ రాజకీయ శక్తులను వేటాడుతామని కేజ్రీవాల్ ఉదాహరణతో తేటతెల్లం చేస్తున్న కాంగ్రెస్‌ను కలుపుకొని సాగడం వల్ల ప్రాం తీయ పార్టీలకు, రాష్ట్రాలకు ముప్పే. బీఆర్ఎస్, డీఎంకే తదితర పార్టీల పుట్టుక, సుదీర్ఘ పోరాటం, త్యాగాల వెనుక ప్రాంతీయ ఆకాంక్షలున్నాయి. కాబట్టి డీఎంకే తాజా పోరాట ఎజెండాలో ఎంత న్యాయమున్నదో, జట్టులో కపట కాంగ్రెస్‌ను కలుపుకొనిపోవడంలో అంతే నష్టమున్నది. పైగా అధికారంలో ఉన్నంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లాంటి ఢిల్లీ దళారీ పాలకుల నేతృత్వంలో రాష్ట్రాల హక్కుల సాధన పోరు రెండో సమావేశం జరపాలని నిర్ణయించడం ప్రజాస్వామ్యవాదులకు ఎబ్బెట్టుగా అనిపిస్తున్నది. డీఎంకే, బీఆర్ఎస్ తలపెట్టిన పోరాటాన్ని, కాంగ్రెస్ కలుపుమొక్కను తీసేసి కొనసాగించగలిగితే, ఈ జట్టులో అధికారంలో లేకపోయినా సరే మిగతా ప్రాంతీయ పార్టీలు, సంఘాలు, మేధావులను భాగస్వామ్యులుగా మార్చగలిగితే మంచిది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com